జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 73 | హైదరాబాద్, మే 29 సోమవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## కాంగ్రెస్, బిజెపి నేతలు పగటి కలలుకంటున్నారు: హరీష్‌రావు



కామారెడ్డి: అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ , బీజేపీ నేతలు పగటి కలలు కంటున్నారని మంత్రి హరీష్ రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి సభలకు కిరాయి మనుషులను తరలిస్తున్నారని అన్నారు. 40 చోట్ల అభ్యర్థులు లేరని విమర్శించారు. అబద్ధాలు చెప్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. తాగు నీటి కోసం ప్రజలు రోడ్లెక్కిన పాపం కాంగ్రెస్, టీడీపీలదేనని మండిపడ్డారు. డబుల్ ఇంజన్ సర్కారు ఉన్న రాష్ట్రాల్లో తాగు నీటి కోసం ప్రజలు రోడ్డెక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో నీళ్లు లేని పల్లెలు లేవన్నారు. ప్రతిపక్షాలు ప్రకృతి వైపరీత్యాలకంటే ప్రమాద కరంగా తయారయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలన వస్తే పింఛన్, రైతు బంధు బంధవుతుందన్నారు.

## ప్రారంభోత్సవాన్ని మోదీ పట్టాభిషేకంలా భావిస్తున్నారు: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: నూతన పార్లమెంటు భవన ప్రారంభోత్సవాన్ని ప్రధాని మోదీ పట్టాభిషేకంలా భావిస్తున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. పార్లమెంటు అంటే ప్రజావాణి అని అభివర్ణించారు. నూతన పార్లమెంటు భవాన్ని ప్రధానమంత్రి శనివారంనాడు ప్రారంభించిన కొద్ది సేపటికే రాహుల్ ఈమేరకు ఒక ట్వీట్ చేశారు.సంప్రదాయ దుస్తులు ధరించిన ప్రధాన మంత్రి కొత్త పార్లమెంటు భవనాన్ని ప్రారంభించడానికి ముందు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కలిసి 'గణపతి హెూమం' నిర్వహించారు. తమిళనాడు మఠాధిపతుల ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం పార్లమెంటు భవంతిలోని లోక్‌సభ స్పీకర్ కుర్చీ సమీపంలో రాజదండాన్ని ప్రతిష్ఠించారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదంటూ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని 20కి పైగా విపక్ష పార్టీలు బహిష్కరించాయి. రాజ్యాంగాధినేతను పిలవకపోవడం అతిపెద్ద అతిపెద్ద అవమానమని, ప్రజాస్వామ్యంపై నేరుగా జరిపిన దాడి అని విపక్షాలు విమర్శించాయి.

**నియంత ధోరణి..**

రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పార్లమెంటు ప్రారంభోత్సవానికి దురంగా ఉంచడాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ మరో ట్వీట్‌లో విమర్శించారు. పార్లమెంటరీ విధివిధానాల వ్యవహారంలో నియంత ధోరణిలో వ్యవహరిస్తున్న ప్రధానమంత్రి, తిరిగి కొత్త పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని ఆహ్వానించకుండా కాషాయదళాన్ని ఉసగొలుపుతున్నారని విమర్శించారు. పార్టీ ప్రధాన కాదర్శి కేసీ వేణుగోపాల్ మరో ట్వీట్‌లో కేంద్ర సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ప్రారంభోత్సవ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును దూరంగా పెట్టారని, రాజ్యాంగబద్ధ పదవులను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆరోపించారు.



కొత్త పార్లమెంట్ భవన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ప్రధాని మోదీ

# కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభం

- జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ
- స్పీకర్ కుర్చీ వద్ద సెంగోల్ ప్రతిష్టాపన
- సెంగోల్ కు ప్రధాని సాష్టాంగ నమస్కారం
- భవనం నిర్మించిన కార్మికులకు సన్మానం
- ప్రారంభ సభలో పాల్గొన్న ప్రధాని, స్పీకర్, కేంద్ర మంత్రులు, పలువురు సీఎంలు

కొత్త పార్లమెంట్ భవన ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఆదివారం ఉదయం పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన పూజలో ప్రధాని నరేంద్రమోడీతో పాటు స్పీకర్ ఓంబిర్లా పాల్గొన్నారు. ఆ తర్వాత తమిళ పూజారుల నుంచి రాజదండం అందుకున్న ప్రధాని సాష్టాంగ నమస్కారం చేసి, ఆ తరువాత వేద మంత్రోచ్చారణ మధ్య సెంగోల్ ను లోక్‌సభ ఛాంబర్‌లోని స్పీకర్ కుర్చీకి కుడి వైపున ఉన్న ప్రత్యేక ఎన్‌క్లోజర్‌లో దాన్ని ప్రతిష్టించారు. పార్లమెంట్ నిర్మించిన కార్మికులను సత్కరించారు. సర్వమత ప్రార్థనల మధ్య కొత్త పార్లమెంట్ ను ప్రారంభించారు. అక్కడే ఏర్పాటు చేసి శిలా ఫలకాన్ని ప్రధాని నరేంద్రమోడీ ఆవిష్కరించారు. కొత్త పార్లమెంట్ ను దేశానికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఎస్ జైశంకర్, జితేంద్ర సింగ్, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సెంగోల్ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. చోళ యుగం నాటి సంప్రదాయాన్ని భారత ప్రభుత్వం పాటించింది. 1947లో బ్రిటీష్ వారి నుంచి అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూకు అధికార బదిలీ సమయంలో ఈ సెంగోల్ ను వాడారు.

## పార్లమెంట్ వైపు దూసుకెళ్లిన రెజ్లర్ల నిర్బంధం.. ఉద్రిక్తత



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో రెజ్లర్లకు, పోలీసులకు మధ్య వాగ్వివాదం జరిగింది. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ ఎంపీ, భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవాలంటూ కొన్ని రోజులుగా రెజ్లర్లు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. (మిగతా 2లో..)

## పాట్నా వేదికగా విపక్షాల భారీ సమావేశం..

**హాజరుకానున్న 18 పార్టీలు**




న్యూఢిల్లీ: ''ప్రతిపక్షాల ఐక్య కూటమి'' ఏర్పాటుకు కసరత్తు ముమ్మరమవుతోంది. పాట్నా వేదకగా జనవరి 12న విపక్షాల భారీ సమావేశం జరుగనుంది. (మిగతా 2లో..)

## ఖండాలు దాటిన ఎన్టీఆర్ ఘనత

### కుటుంబసభ్యుల నివాళులు..







హైదరాబాద్ : యుగపురుషుడు ఎన్టీఆర్ ఫొటోస్ ను అమెరికాలోని ప్రముఖ 'న్యూయార్క్‌టైం స్క్వేర్' పై ప్రదర్శించారు. ఆ మహనీయుడి శతజయంతి సందర్భంగా.. తెలుగుదేశం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

శతజయంతి వేళ అన్న నందమూరి తారకరామరావును పార్టీలకు అతీతంగా స్మరించుకుంటున్నారు నేతలు, అభిమానులు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ దగ్గరకు చేరుకుని నివాళులు అర్పిస్తున్నారు. తెల్లవారుజామునుంచే ఎన్టీఆర్ ఘాట్ వద్ద అభిమానుల తాకిడి కనిపించింది.జూనియర్ ఎన్టీఆర్ కూడా ఉదయాన్నే తాత సమాధి దగ్గర పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు తారక్.ఈ సందర్భంగా జూనియర్ అభిమానులు... సీఎం.. సీఎం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జూనియర్ రాకతో ఎన్టీఆర్ ఘాట్ వద్ద కోలాహలం నెలకొంది. తెల్లవారుజామునే ఎన్టీఆర్ ఘాట్ కు వచ్చారు నందమూరి బాలకృష్ణ. జోహార్ ఎన్టీఆర్ అంటూ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS · SNEHA CLUB · 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

# దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి:

## జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి



మంచిర్యాల బ్యూరో, నిర్మల్ , మే 28, ప్రజాపాలన:తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా పాలనాధికారి సమావేశం మందిరంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూన్ 2 నుండి 22 వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు, చేపట్టాల్సిన చర్యల గురించి జిల్లా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి నేటి వరకు తొమ్మిది సంవత్సరాల కాలంలో ఆయా శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, వివిధ వర్గాల ప్రజలకు చేకూర్చిన లబ్ధి, సాధించిన ప్రగతి ప్రతిబింబించేలా ప్రగతి నివేదికలు తయారు చేయాలని సూచించారు. ముఖ్య కూడళ్లను విద్యుద్దీపాలతో అందంగా అలంకరించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు, అపశ్రుతులు తావులేకుండా అట్టహాసపు ఏర్పాట్ల నడుమ జిల్లా వ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. ప్రజాప్రతిని ధులను ఆహ్వానిస్తూ, అన్ని వర్గాల ప్రజలు ఈ వేడుకల్లో భాగస్వాములయ్యేలా చూడాలన్నారు. ఉత్సవాల్లో భాగంగా జూన్ 2 న పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయాలు, 3 న అన్ని రైతు వేదికల్లో రైతు దినోత్సవం జరుపాలని, ప్రతి చోట కనీసం వేయి మంది రైతులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముందస్తు పంట వేయాల్సిన ఆవశ్యకత, ఆయిల్ పామ్ సాగుతో సమకూరే లాభాల గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖల అధికారులు పాల్గొని రైతు దినోత్సవం విజయవంతానికి కృషి చేయాలన్నారు. మూడు వారాల పాటు కొనసాగే దశాబ్ది ఉత్సవాల్లో అన్ని శాఖలు సహకారంతో దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం జూన్ 4వ తేదీన నూతన సమికృత కలెక్టరేట్ ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని అందుకు సంబంధిత అధికారులు తగు ఏర్పాట్లు చేయాలని, కొత్త కలెక్టరేట్ ప్రారంభోత్సవం ముందురోజు డెకరేషన్, లైటింగ్స్ అమర్చాలని ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జి ఏరియాలో పెయింటింగ్ వేయాలని, ముఖ్యమంత్రి వచ్చే రూట్లలో పరిశుభ్రత పాటించాలని అన్నారు. భారీబందోబస్తూ, భారీకేడింగ్ పోలీస్ శాఖ ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. మంచిర్యాల ఎక్స్ రోడ్ నుండి కొండాపూర్ ఎక్స్ రోడ్ వరకు ఎవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో లోకేష్, ఆర్డీవో శ్రవంతి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం సీఎం ప్రత్యేక దృష్టి

**టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గెల్లుశ్రీనివాస్ యాదవ్**



మంచిర్యాల బ్యూరో, మే 28, ప్రజాపాలన: జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తో కలిసి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రం గాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారని, ఇందుకోసం అధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అనువైన ప్రదేశాలు, వాటికి కావాల్సిన భూములను పర్యాటకం కోసం సేకరించాలన్నారు. కాగా మొదటిసారిగా జిల్లాకు వచ్చిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు జిల్లా కలెక్టర్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదనా నాయక్, మంచిర్యాల, బెల్లంపల్లి ఆర్డీవోలు వేణు, శ్యామలాదేవి, జిల్లా క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు సదానందం, సతీష్ , అజయ్, సాగర్,రాజమా ల్లు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో విత్తనాలు అందజేయాలి

**యువ నాయకుడు ఆవిడపు ప్రణయ్**



ఆసిఫాబాద్ జిల్లా మే 28 (ప్రజాపాలన,ప్రతినిధి) : కౌలు రైతులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో విత్తనాలు అందజేసి, రైతులను ఆదుకోవాలని,యువ నాయకుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ డిమాండ్ చేశారు . ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాది అధిక వర్షాలతో పంట దిగుబడి తక్కువగా వచ్చిందని, అదేవిధంగా పత్తి ధర కూడా తక్కువగా ఉండడంతో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని కౌలు రైతులకు 50 శాతం సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలు అందజేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కౌలు రైతులను గుర్తించి రైతుబంధు వర్తింపజేయాలన్నారు. జిల్లాలో అమాయకరైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు అంటగడుతున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలను పూర్తిస్థాయిలో నిరోధించాడని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గడ్డల ప్రణయ్, సైదం నాగరాజు, గడ్డల కిరణ్, రాజేష్, విజయ్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



మంచిర్యాల బ్యూరో, 28, ప్రజాపాలన : తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని 10వ సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంలో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2 నుండి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు డి. మధుసూదన్ నాయక్, బి.రాహుల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామలాదేవి, ఎ.సి.పి. తిరుపతిరెడ్డితో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం, దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2 నుండి 22వ తేదీ వరకు 20 రోజుల పాటు వేడుకలు నిర్వహించడం జరుగుతుందని , ఇందు కొరకు ప్రభుత్వం 2 కోట్ల 70 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఇరువై రోజులు వేడుకల్లో వివిధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. శాఖల వారీగా ప్రగతి నివేదిక లు తయారు చేసుకోవాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసుకున్న రాష్ట్రం లో జరిగిన అభివృద్ధి ని చాటుతూ పండుగా ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత -అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాట్నా వేదికగా విపక్షాల భారీ సమావేశం..

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశంలో 2024 ఎన్నికల్లో అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహరచన జరుగనుంది. 18కి పైగా భావసారూప్యత కలిగిన పార్టీలు ఈ సమావేశంలో పాల్గొంటాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అయితే ఇది సన్నాహక సమావేశమని, విపక్ష పార్టీల ప్రధాన సమావేశం ఆ తరువాత జరుగుతుందని విపక్ష పార్టీకి చెందిన ఒక సీనియర్ నేత తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని సమర్థవంతంగా ఎదుర్కొనే విపక్ష పార్టీలతో 'ఐక్య కూటమి' ఏర్పాటు కోసం బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కొద్ది నెలలుగా దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. విపక్ష పార్టీలు, నేతలను కలుసుకుంటున్నారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, మమతాబెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల ప్రముఖులను ఇప్పటికే ఆయన కలుసుకున్నారు. నితీష్ కుమార్ ప్రతిపాదించిన "వన్-ఆన్-వన్" వ్యూహానికి మమతా బెనర్జీ సైతం సుముఖత వ్యక్తం చేశారు. ఈ ఫార్ములా ప్రకారం ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో ఆ పార్టీలు బీజేపీతో నేరుగా తలబడతాయి. బీజేపీ-కాంగ్రెస్ ముఖాముఖీ తలపడే 200కు పైగా సీట్లలో కాంగ్రెస్‌ను ప్రాంతీయ పార్టీలు బల పరుస్తాయి.

# పార్లమెంట్ వైపు దూసుకెళ్లిన రెజ్లర్ల నిర్బంధం.. ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో ఆదివారం (మే 28న) ప్రారంభమైన నూతన పార్లమెంట్ భవనం ముందు బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహిళా మహా పంచాయత్ నిర్వహించాలని రెజ్లర్లు నిర్ణయించారు. ఈ మేరకు నూతన పార్లమెంట్ భవనం వైపు ర్యాలీగా వెళ్తున్న రెజ్లర్లను పోలీసులు జంతర్‌మంతర్ వద్ద అడ్డుకున్నారు. దాంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం, తోపులాట చోటుచేసుకుంది. ఆందోళనలో పాల్గొన్న పలువురు రెజ్లర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. అరెస్టయిన వారిలో మహిళా రెజ్లర్ సాక్షి మాలిక్, మరో రెజ్లర్ బజరంగ్ పూనియా ఉన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమను పోలీసులు అడ్డుకోవడం అన్యాయమని రెజ్లర్లు మండిపడ్డారు.

**ఖండించిన కేజ్రీవాల్**

రెజ్లర్లను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్న వీడియోను సాక్షి మాలిక్ ట్విటర్‌లో షేర్ చేయగా.. దీనిపై ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ స్పందించారు. దేశ గౌరవాన్ని పెంచే మన క్రీడాకారులతో ఇలా ప్రవర్తించడం తప్పని పేర్కొన్నారు. మరోవైపు.. రెజ్లర్లు చేపట్టిన నిరసనకు మద్దతుగా ఆదివారం 'మహిళా మహాపంచాయత్'కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఖంఝావాలా చౌక్‌లోని మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్‌ను తాత్కాలిక జైలుగా ఉపయోగించుకొనేందుకు ఢిల్లీ మేయర్‌ను పోలీసులు అనుమతి కోరారు. పోలీసుల అభ్యర్థనను ఆమె తిరస్కరించారు.

### బహుజనుల అభివృద్ధిని కాంక్షించే...

# ఏకైక ఛానల్ మాస్టర్ కీ...

**బహుజనుల గొంతుక మాస్టర్ కీ ఛానల్ ను నడిపించే బాధ్యత బహుజనులదే...**

**మాస్టర్ కీ ఛానల్ కు యజమానులు, శ్రామికులు బహుజనులే...**

## మాస్టర్ కీ ఛానల్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు..

## ప్రత్యేక అతిథిగా ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ గోపి కృష్ణ









హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): వాయిస్ ఆఫ్ ద వాయిస్ లెస్... అనే ఉద్దేశంతో మాస్టర్ కీ ఛానల్ ఆవిర్భవించిందని మాస్టర్ కీ ఛానల్ చైర్మన్ డాక్టర్ కే శివ భాగ్యారావు తెలిపారు. బహుజన రాజ్యాధికార సాధన లక్ష్యంగా పార్స్ సమావేశం గుంటూరు లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవన ఆవరణలో పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ కటికల. రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముందుగా భారత రత్న అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రపంచానికి తెలియజేసేందుకు మాస్టర్ కీ ఛానల్ ను త్వరలో శాటిలైట్ ఛానల్ గా రూపాంతరం చెందనుందని పేర్కొన్నారు. అన్యాయం ఎక్కడ జరిగిన నిర్భయంగా ప్రపంచానికి చూపించి, అసమానతలు పోవాలని, ప్రతి ఒక్కరూ ఫోర్త్ ఎస్టేట్ ను కింగ్ లాగా చూడాలని







తన ఆలోచనగా అభిప్రాయం వ్యక్తం చేశారు. బహుజనులకి సొంతంగా ఒక టీవీ ఛానల్ ఉండాలని ఉద్దేశంతో మాస్టర్ కి ఛానల్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో చానల్స్ అన్ని రెండు పార్టీలకు మాత్రమే ఉన్నాయని, బహుజనుల కంటూ ఒక టీవీ ఛానల్ ఉండాలని ఉద్దేశంతో మాస్టర్ కి చానెల్ ప్రారంభించడం జరిగిందన్నారు. త్వరలోనే ఈ ఛానల్ ను శాటిలైట్ ఛానల్ గా మారుస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతి బహుజనుడిని యజమానిని చేయాలనే ఉద్దేశంతో షేర్స్ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. తద్వారా వారు పెట్టే పెట్టుబడి రెట్టింపు అవ్వడంతో పాటు సంఘంలో పేరు ప్రతిష్టలు సంపాదించుకోవచ్చు అని వెల్లడించారు. ...ఈ సమావేశానికి ప్రత్యేక అతిథిగా ప్రముఖ ఆడిటర్ గోపీకృష్ణ హాజరయ్యి ఎలక్ట్రనిక్ మీడియాలో కూడా షేర్లు కొనడం జరుగుచున్నది అని,జీ టి.వి,సూర్య టి.వి, జెమిని టి.వి,ల షేర్స్ నేడు మార్కెట్ లో వేల కొట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ జరుగుచున్న విషయాన్ని ఉదాహరణగా తెలియపరచి, మాస్టర్ కీ టీ.వి. షేర్స్ తీసుకొనుట వల్ల కలిగే లాభాలు గురించి వివరించారు. షేర్ గురించి మంచి అవగాహన కలిగించిన ప్రముఖ చార్టర్ అకౌంట్ గోపి కృష్ణ ను ఘనంగా సన్మానించారు. ప్రపంచంలో మీడియాలో వికేంద్రీకరణ విధానాన్ని తీసుకువచ్చిన ఏకైక వ్యక్తి శివ భాగ్య రావు అని కొనియాడారు. కార్యక్రమంలో విప్పర్ల.విజయ భాస్కర్, పార్స్ గుంటూరుఇంచార్జి రామిసెట్టి.బాలు,సి ఎస్. రావు,బి.శ్రీనివాసరావు,ప్రభాకర్,బ్రహ్మయ్య,బి.ప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇళ్ళ స్థలాల పంపిణీ పై సుప్రీం కోర్టు తీర్పును ప్రభుత్వం తక్షణమే అమలుపరచాలి : జె ఎన్ జె ఎం ఎ సి హెచ్ మహిళా జర్నలిస్ట్ సభ్యులు...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):సొసైటీ లో సభ్యులుగా ఉన్న తమ ఆప్తులను కోల్పోయి అత్యంత కష్టమైన జీవితాన్ని గడుపుతున్నామని,ఇళ్ళ స్థలాల పంపిణీ పై సుప్రీం కోర్టు తీర్పును ప్రభుత్వం తక్షణమే అమలుపరచి తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ మహిళా జర్నలిస్ట్ సభ్యులు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన మహిళా సభ్యుల ఆత్మీయ సమావేశానికి హాజరయిన మహిళా సభ్యులు, మరణించిన సభ్యుల కుటుంబ సభ్యులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. జవహర్ లాల్ నెహ్రూ సొసైటీ సభ్యుల ఇళ్ళ స్థలాల పంపిణీ పై సుప్రీం కోర్టు తీర్పును వెంటనే అమలుపరచాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. సొసైటీ లో సభ్యులుగా ఉన్న తమ ఆప్తులను కోల్పోయిన కుటుంబ సభ్యులు తమ కష్టాలను విన్నవిస్తు కన్నీరు మున్నీరయ్యారు. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న తమ భూ సమస్యను పరిష్కరించాలని కోరారు. మరణించిన సభ్యుల అంత్య క్రియలకు కుడా డబ్బు లేని దుర్భర స్థితిని ఎదుర్కొన్నామని, దివంగత జర్నలిస్ట్ శ్రీనివాస్ భార్య జయశ్రీ ఆవేదన వెలిబుచ్చారు. తన కార్టూన్ల తో ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నా.. ఆయన మరణానంతరం తమ కుటుంబం అనేక ఇబ్బందుల్లో పడిందని కార్టూనిస్ట్ శేఖర్ భార్య చంద్రకళ అన్నారు. ఇప్పటికయినా ముఖ్యమంత్రి తమ బాధను అర్థం చేసుకొని తమకు భూమిని అప్పగించాలని కోరారు. మీటింగ్ కు హాజరయిన మహిళా సభ్యులంతా తమ భూ సమస్యను పరిష్కరించాలని ముక్త కంఠంతో కోరారు. సొసైటీ సెక్రటరీ వంశీ శ్రీనివాస్ హాజరై సభ్యుల సందేహాలకు సమాధానాలిచ్చారు. సమావేశానికి సుమారు 50 మంది మహిళా జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్లకార్డులు ప్రదర్శించారు.

## కీర్తిశేషులు మంచిరెడ్డి పద్మమ్మ దశదిన కార్యక్రమానికి హాజరైన కేసీఆర్






ఇబ్రహీంపట్నం మే తేది 28 ప్రజాపాలన ప్రతినిధి:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తల్లి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై పద్మమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళు ళ్ళ ఆర్పించిన ముఖ్యమంత్రి కెసీఆర్. మంచిరెడ్డి రెడ్డి కిషన్ రెడ్డి, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, కుంటుంబ సభ్యులను పరమర్శించిన సిఏం కేసీఆర్ మంత్రులు సబిత ఇంద్రారెడ్డి, మల్లారెడ్డీ , జగదీష్ రెడ్డీ , ఎంపి రంజిత్ రెడ్డీ ఎమ్మెల్యే లు, వివేక నంద, జెడ్పీ చైర్మన్ అనిత, ఆయా మండలాల జడ్పిటిసిలు, ఎంపీటీసీలు సర్పంచులు, జర్నలిస్టులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎరడపల్లిలో ఈనెల 30న పౌర హక్కుల దినోత్సవం




శంకరపట్నం మే 28 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం ఎరడపల్లి గ్రామంలో ఈనెల 30న పౌర హక్కుల దినోత్సవం నిర్వహించనున్నట్లు శంకరపట్నం మండలం తహశీల్దార్ గూడూరు శ్రీనివాసరావు తెలియజేశారు. అంటరానితనం, అస్పృశ్యత, కులవివక్ష లాంటి అంశాలపై అవగాహన నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు, వివిధ దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు, దళితులు, గ్రామ ప్రజలు, అందరూ హాజరు కావాలని ఆయన తెలియజేశారు.

## చిరు వ్యాపారులకు గొడుగులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల మే 28,(ప్రజాపాలన): పండ్లు,కూరగాయలు,చాయ్ అమ్మే చిరు వ్యాపారులకు గొడుగులను,చేవెళ్ల ఎంపీ డా. రంజిత్ రెడ్డి ఫాన్సర్చేయుగా, చేవెళ్ల నియోజకవర్గం లోఎమ్మెల్యే కాలే యాదయ్య పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజంతా వేసవి ఎండ తీవ్రతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వారికి నీడనివ్వాలనే ఉద్దేశంతో చిరు వ్యాపారాలకు ఉచితంగా గొడుగుల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి ఉపశమనం పొందేందుకు తమ వంతుగా గొడుగులు పంపిణీ చేస్తున్నామని అన్నారు.

## ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన జెడ్పిటిసి భూపతి గల్లా మైపాల్ యువ నాయకులు అభిషేక్ రెడ్డి



ఇబ్రహింపట్నం మే తేది 28 ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం మండల్ తులేకలాన్ గ్రామంలో మల్ రెడ్డి రంగారెడ్డి యువసేన ఆధ్వర్యంలో తూలేకలాన్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఇబ్రహీంపట్నం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ నిర్వహిస్తున్న టోర్నమెంట్ ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిసిసి ప్రధాన కార్యదర్శి జిల్లా పరిషత్ ఫోర్ లీడర్ ఇబ్రహీంపట్నం జడ్పిటిసి భూపతి గళ్ళ మహిపాల్ అన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి అన్న యువనేత మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అన్న టోర్నమెంట్ ని ప్రారంభించడం జరిగింది.

# ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

### తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంచిన ఎన్టీఆర్
### నియోజకవర్గ ఇన్చార్జ్ కట్రం స్వామి దొర
### మండల అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు



అశ్వారావుపేట ప్రజాపాలన ప్రతినిధి, మండలంస్థానిక రింగ్ రోడ్డు సెంటర్ నందు గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమానులు అల్పాహారంగా పులిహోర. మజ్జిగను అందజేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి టిడిపి నాయకులు మాట్లాడుతూశక పురుషుడు నందమూరి తారక రామారావు కోట్లాది ప్రజల మనసుల్లో స్థానం సంపాదించారని పార్టీని స్థాపించిన ఎనిమిది నెలలలోనే ముఖ్యమంత్రి పదవిని కైవసం చేసుకున్నారని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన ప్రారంభించిన రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం పేదవారికి ఎంతో ఉపయోగపడిందని, రాజకీయాలతో పాటు చిత్రరంగంలో తన ప్రతిభతో ఆ మహనీయుడు చెరగని ముద్ర వేశారని కొనియాడారు. తన నటనాకౌశలంతో ఎన్నో చరిత్రాత్మక పాత్రలకు ఎన్టీఆర్ జీవం పోశారన్నారు.రాముడు, భీముడు, కృష్ణుడు ఇలా ఏ పాత్ర వేసినా ఆ పాత్రలో ఇమిడిపోయి నటించేవారని, ఆయా పాత్రలను కళ్లకు కట్టినట్లుగా చూపేవారని చెప్పుకొచ్చారు. రాముడు, కృష్ణుడు వంటి దేవుళ్లు నిజంగా ఇలాగే ఉండేవారేమో అన్న రీతిలో ఆయన నటన ఉండేదని. ప్రపంచంలో తెలుగుజాతి ఉన్నంవరకు.. ఎన్టీఆర్ పేరు ఖ్యాతిగడిస్తుందని చెప్పారు తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో ఆయన స్థానం సజీవం, సుస్థిరం అని అన్నారు దిల్లీ రాజకీయాలలో గుర్తింపునకు నోచుకోక తెలుగు జాతి ఖ్యాతి మసకబారుతున్న తరుణంలో తెలుగువారి 'ఆత్మ గౌరవం' అనే నినాదంతో ఎన్నికల బరిలో నిలిచారు. అజేయమైన విజయం అందుకుని తెలుగువారి సత్తా దిల్లీ దాకా చాటారన్నారు. బహుముఖ ప్రజ్ఞతో ఎన్టీఆర్ సినిమాలలో ఖ్యాతిని గడించారు కోట్ల మంది హృదయాలలో నిలిచిపోయారు 300కు పైగా చిత్రాల నటించి అలరించారు అటు సినిమా.. ఇటు రాజకీయ రంగంల్లో తనదైన ముద్ర వేసిన ఎన్టీఆర్ తెలుగు బిడ్డగా జన్మించడం తెలుగువారందరికీ గర్వకారణం. ఈ పుణ్య దినాన ఆ మహనీయుడికి భారతరత్న బిరుదుని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ఇన్చార్జి కట్రం స్వామి దొర,మండల పార్టీ అధ్యక్షులు నార్ల పాటి శ్రీనివాస రావు,అంకోలు వెంకటేశ్వరావు , పేరాయిగూడెం సర్పంచ్ నార్లపాటి సుమతి , కోరసిక రామకృష్ణ,. బండి పుల్లారావు, సుంకవల్లి వీరభద్ర రావు , సంక్రాత్రి సతీష్ , పానుగంటి సాంబశివరావు, తలసీల ప్రసాద్ , నర్రా రాకేష్ , బాణాల నారాయణ , వేమూరి బుల్లి బాబు , యువ నాయకులు బొడ్డు పాటి ఉదయ్ ,నార్లపాటి సురేష్ ,మారపాక శ్రీనివాసరావు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు



బోనకల్, మే 28 ప్రజా పాలన ప్రతినిధి : విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలను ఆదివారం బోనకల్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ రైతు అధ్యక్షుడు నందమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నందమూరి సత్యనారాయణ మాట్లాడుతూ.. తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచం నలుమూలల వ్యాపించ చేసిన ఘనుడు ఎన్టీఆర్ అని, తెలుగుజాతి ఉన్నంతవరకు తెలుగు ప్రజలు ఎన్టీఆర్ ను మర్చిపోరని అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి తొమ్మిది నెలల్లో అధికారంలోకి రావటమే కాకుండా ఎన్నో సంస్కరణలు తీసుకొని వచ్చి పరిపాలన కొనసాగించిన మహనీయుడు ఎన్టీఆర్ అని, అలాంటి తారక రామారావు ను భారతరత్న తో సత్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు,రావుట్ల సత్యనారాయణ, మైనేని రవికుమార్, బండి రామారావు,గంగుల శ్రీనివాసరావు, గుడిమళ్ళ గోపి,చల్లగుండ్ల శ్రీనివాసరావు,రావుట్ల కోటాచారి,బాధవత్ గాంగ్,కళ్యాణపు సతీష్,భూక్య బాలకృష్ణ, , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవులు రాజకీయంగా ఆర్ధికంగా అభివృద్ధి చెందాలి



మంచిర్యాల టౌన్, మే 28, ప్రజాపాలన: యాదవులు రాజకీయంగా ఆర్ధికంగా అభివృద్ధి చెందాలని మంచిర్యాల ఎఫ్ సి ఐ ఫంక్షన్ హాలు లో ఆదివారం నిర్వహించిన యాదవ శంఖారావం సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన గొర్రెల మేకల అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ టూరిజం కార్పోరేషన్ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ లు అన్నారు. అనంతరం ఇందారం ఎంపీటీసీ అరికె స్వర్ణ సంతోష్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో గొంగడితో వారిని సత్కరించి గొర్రె పిల్లను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా దూదిమెట్ల బాలరాజు గెల్లు శ్రీనివాస్ యాదవ్ లు మాట్లాడుతూ గొల్లకుర్మల ఆర్ధికాభివృద్ధి కి తోడ్పాటునందిస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని త్వరలో రెండో విడతల గొర్రెల పంపిణీ కార్యక్రమం ఉంటుందని యాదవులు రాజకీయంగా ఆర్ధికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కులపెద్ద కొరివి రాజన్న అక్కల మధుకర్ యాదవ్ ఈర్ల రాజన్న యాదవ్ మండల నాయకులు శేఖర్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ సది యాదవ్ మద్దూరి గట్ల యాదవ్ సోషల్ మీడియా ఇన్చార్జి మహేష్ యాదవ్ పోచన్న యాదవ్ మాయ సమ్మయ్య యాదవ్ వెళ్ళు సాయిలు యాదవ్ శ్రీహరి యాదవ్ చంద్రమౌళి వార్డు సభ్యులు కొరివి శ్రీకాంత్ కొరివి లక్ష్మణ్ కొరివి రమేష్ కొరివి శేఖర్ వెంకటేష్ యాదవ్ యూత్ నరేష్ తిరుపతి కుమార్ శ్రీధర్ కార్తీక్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణ చందర్ నాయక్ యువసేన ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్టు పంపిణీ



జన్నారం, మే 28, ప్రజాపాలన: మండలంలోని ఇందన్ పెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అది వాసులకు ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత బాధవత్ పూర్ణ చందర్ నాయక్ యువసేన అదర్యంలో వాలీబాల్ కిట్ల పంపిణీ చేశారు. ఆదివారం మండలంలోని ఇందన్ పల్లి గ్రామ పరది నాయకపుగూడలో పూర్ణ యువసేన అదర్యంలో వాలీబాల్ కిట్టును యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా బంజార యువసేన సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ పూర్ణ చందర్ నాయక్ గతంలో నాయకపుగూడెంలో పర్యటిస్తున్న సమయంలో ఇక్కడి యువకులు వాలీబాల్ క్రీడపై ఎక్కువ ఆసక్తి ఉందని వారు తెలుపారు. యువసేన సభ్యుల ద్వారా అదివాసి యువకులకు వాలీబాల్ కిట్లని అందించారు. ఈ కార్యక్రమంలో పూర్ణ చందర్ నాయక్ యువసేన సభ్యులు బంజారా యువజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ బాదావత్ నాయిని సత్య గౌడ్, దాసరి తిరుపతి, ఎండీ ఇలియాస్, అసాడి నరేష్, రాజుల దేవి అరవింద్, పూర్ణ చందర్, సృజన్ మరియు స్థానిక యువత రాజేష్ కుమార్, శ్రీనివాస్, లక్ష్మణ్, శేకర్, రమేష్, దేవరాజు, అనిల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి ఇద్దరికీ తీవ్ర గాయాలు



శంకరపట్నం మే 28 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల పరిధిలోని అంబల్పూర్ గ్రామంలో ఆదివారము రేకుల షెడ్డు వేస్తుండగా గంగాధర మండలం వోద్యారం గ్రామానికి చెందిన రామగిరి శ్రీనివాస్, స్థానిక మండలంలోని మక్త గ్రామానికి చెందిన నేరెళ్ల సాయికుమార్ పనిచేస్తుండగా తాము పనిచేస్తున్న రేకుల షెడ్డు పైనుంచి 11 కే.వి విద్యుత్ తీగలు ఉండగా ఆ వైర్లకు వీళ్ల చేతుల్లో ఉన్న ఇనుప పైపులకు తగిలి ఇద్దరికీ కరెంట్ షాక్ కొట్టడంతో రామగిరి శ్రీనివాస్ కి పొట్టపై, చేయిపై గాయలయ్యాయి. ఈ ఘటన గమనించిన స్థానికులు 108 కి ఫోన్ చేయడంతో సమాచారం అందుకున్న సిబ్బంది పైలెట్ గోపికృష్ణ ఈఎంటి సతీష్ రెడ్డిలు వెంటనే అక్కడికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. పెను ప్రమాదం తప్పి, ఇద్దరు ప్రాణాపాయ స్థితి నుంచీ బయటపడ్డారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 29, మే 2023

## కార్యక్షేత్రం ఏదైనా కథానాయకుడు ఆయనే!

సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ ఏకకాలంలో సాధించవచ్చునని నిరూపించిన పాలన ఎన్టీఆర్‌ది. ఆయన ఆకలి బాధ తెలిసినవాడు, ఆర్థిక కష్టాలు అనుభవించి అర్థం చేసుకున్నవాడు. శ్రమ విలువ, క్రమశిక్షణతో కూడిన జీవితం విలువ ఆయనకు బాల్యం నుంచి తెలుసు. అరుదైన వ్యక్తిత్వం, అందమైన రూపం, పసిపిల్లవాడి మనస్తత్వం, తనని అవమానించిన వారిని కూడా క్షమించగలిగే పెద్ద మనసు ఎన్టీఆర్ సొంతం. విమర్శకుల మాటలకు నోరువిప్పి సమాధానం చెప్పకుండా చేతలతో అదిరిపోయే జవాబునివ్వటం ధీరోదాత్తుల విధానం. ఎన్టీఆర్ మార్గమూ అదే. 1982లో ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశ ప్రకటన కాంగ్రెస్ గుండెల్లో గుబులు తెచ్చింది. హీరోగా మూడు తరాల ప్రేక్షకులను మెప్పించిన ఆయన సులభంగా ప్రజలకు చేరువకాగలడని కాంగ్రెస్ పెద్దలకు తెలుసు. అందుకే ఆరంభంలోనే ఎన్టీఆర్ ఆత్మస్థయిర్యం దెబ్బతీయాలని ప్రయత్నించారు. ముఖానికి రంగులేసుకుని తైతక్కలాడే ఎన్టీఆర్‌కి రాజకీయం ఎందుకని ప్రశ్నించారు. దానికి ఎన్టీఆర్ సమాధానం చెప్పలేదు. నిన్నటివరకు మద్రాసులో బతికిన ఎన్టీఆర్‌కి ఆంధ్రప్రదేశ్ ప్రజల సమస్యల మీద ఏమి అవగాహన ఉంటుందని మరో విమర్శ సంధించారు. తమిళంలో మాట్లాడుతూ, తమిళులతో కలసి మెలసి మద్రాసులో ఉన్న ఆయనకి హఠాత్తుగా తెలుగువారు గుర్తుకువచ్చారా? అంటూ ఎద్దేవా చేశారు. అయినా ఆ 'కుక్కమూతి పిందెల' కువిమర్శలకు, తాటాకు చప్పుళ్ళకు ఎన్టీఆర్ బెదరలేదు. వారి దిగజారుడు పదప్రయోగాలకు స్పందించలేదు. తాను సాధించదలచుకున్నది ఏమిటో సాధించి చూపాలని మనసులో అనుకున్నారు. ఏమి చెప్పదలచుకున్నా నేరుగా ప్రజలకే చెపుతా అంటూ చైతన్యరథం అధిరోహించారు. ఏమి అందించాలనుకుంటున్నదీ ప్రజలకు చెప్పి, వారిని మెప్పించి 1983లో అధికారం కైవసం చేసుకున్నారు. 1984లో పార్టీలో తిరుగుబాటు, దాని వెనకున్న కాంగ్రెస్ పెద్దల కుట్రను కూడా అంతే ధైర్యంతో ఎదుర్కొన్నారు. తానేమిటో ప్రజలతో తనకున్న అనుబంధం ఏమిటో, తన ప్రజాస్వామ్య పంథా ఎటువంటిదో ఎన్టీఆర్ ఆ సమయంలో నిరూపించారు. అనవసరపు ప్రతి విమర్శలతో సమయం వృథా చేసుకోవటం ఎన్టీఆర్ నిఘంటువులో లేదు. అధికారం ఉన్నది అనుభవించటానికి కాదు, ప్రజాసేవ కోసం అన్నది ఎన్టీఆర్ పంథా. 'సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు'గా భావించిన తొలి రాజకీయ నాయకుడు ఆయన. కొత్త తరహా రాజకీయం, సరికొత్త పాలనా పద్ధతి, వినూత్న ప్రభుత్వ పథకాల రూపకల్పన, అమలు మీదే ఆయన దృష్టి ఉండేది. ఏది చేసినా నిజాయితీ, నిబద్ధతతో చేయడం ఆయన తీరు. దానినే అధికార యంత్రాంగానికి పదేపదే చెప్పేవారు. 'ఎన్టీఆర్ మొండివాడు, ఎవరు చెప్పినా వినడు' అనే అబద్ధాన్ని వ్యతిరేకులు ప్రచారంలోకి తెచ్చారు. అయితే ఆయన వంటి ప్రజాస్వామ్యవాది మరొకరు లేరు. ఆయనతో దగ్గరగా పని చేసిన నేను ఆ విషయం స్పష్టంగా చెప్పగలను. అధికారుల నుంచి ఎన్టీఆర్ కొత్త ఆలోచనలను స్వీకరించేవారు. ఆ ఆలోచనల మీద సుదీర్ఘ చర్చ చేసేవారు. అవసరం అనిపించినప్పుడు ఆయా రంగాలలో నిపుణులను రప్పించి, వారితో చర్చించి, సూచనలు తీసుకునేవారు. 'ప్రకటించిన ఏ పథకమైనా సరే అట్టడుగు వర్గాలకు మేలు చేసేదిగా ఉండాలి. ఆ వర్గాల కోసం చేపట్టిన ఏ పథకం కూడా అమలులో విఫలమవడానికి వీలు లేదు' అనేది ఎన్టీఆర్ పదేపదే చెప్పిన విషయం. నేడు ఇతర రాష్ట్రాలు, దేశవ్యాప్తంగా పలువురు ప్రస్తావిస్తున్న అంశాలన్నీ ఒకనాడు ఎన్టీఆర్ చెప్పినవి, ప్రయత్నించినవి. అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఆయన అమలు చేసినవే. అందుకే ఆయన అన్నింటిలో ఆద్యుడనేది. సామాజిక న్యాయం గురించి ముందుగా ఆలోచించి, ఆచరణలో చూపిన నేత ఎన్టీఆర్. ఉత్తరభారతదేశంలో రామమనోహర్ లోహియా, చరణ్‌సింగ్ వంటి సోషలిస్టు నేతలు ఎంతోకాలం కష్టించినా రాజకీయ ఉన్నతిని అందుకోలేకపోయిన బీసీ వర్గాలకు ఒక సమున్నత స్థానాన్ని తెలుగుదేశం పార్టీ ఆరంభంలోనే ఎన్టీఆర్ అందించారు. మిగిలిన పార్టీలు నాయకులను తయారుచేయడానికి పలు సంవత్సరాలు తీసుకుంటున్న వేళ... ఒకే ఒక ఎన్నికతో ఎందరో బీసీ నేతలను ఆయన వెలుగులోకి తీసుకువచ్చారు. మండల్ రిజర్వేషన్లు జాతీయస్థాయిలో రావడానికి దశాబ్దం ముందే ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ అమలుచేశారు. అన్ని స్థాయిల్లో బీసీలకు తగిన స్థానం కల్పించడం ఆయనకే చెల్లింది. మహిళా సాధికారత మిగిలిన నాయకులకు ఒక రాజకీయ నినాదం. కానీ అది ఎన్టీఆర్ మనస్ఫూర్తిగా నమ్మి అమలు చేసిన విధానం. మహిళల్లో విద్య పెరిగితే కుటుంబాలు, సమాజం మెరుగవుతాయని అనేవారు. దానికోసమే ప్రత్యేకంగా మహిళా విశ్వవిద్యాలయం ప్రారంభించారు. ఆర్థిక స్వావలంబన కోసం మహిళా సంక్షేమ కార్యక్రమాల ప్రారంభం, ప్రభుత్వ సంక్షేమ పథకాల నిధులు కుటుంబ పెద్దకి కాక గృహిణికి అందజేయడం ఎన్టీఆర్ చేసిన ఆలోచన. ఉద్యోగాలలో రిజర్వేషన్లు, స్థానిక సంస్థలలో మహిళా ప్రాతినిధ్యం పెంపుదలకు రిజర్వేషన్లు వంటివన్నీ ఆయన మహిళా పక్షపాతి అని నిరూపిస్తాయి. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ ఏకకాలంలో సాధించగలమని నిరూపించిన పాలన ఎన్టీఆర్‌ది. ఆయన ఆకలి బాధ తెలిసినవాడు, ఆర్థిక కష్టాలు అనుభవించి అర్థం చేసుకున్నవాడు. శ్రమ విలువ, క్రమశిక్షణతో కూడిన జీవితం విలువ ఆయనకు బాల్యం నుంచి తెలుసు. తాను కుటుంబం కోసం పాడి పాలు పితికి విజయవాడలో హోటళ్లకు సైకిల్‌పై వెళ్లి అందించిన నిజాన్ని ఎన్నడూ దాచుకోలేదు. నిజాయితీగా వ్యవహరించటంలో ఇబ్బందిగా మారిన ప్రభుత్వ ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదులుకున్న సచ్ఛీలుడు ఎన్టీఆర్. సినీ రంగంలో విజయం సాధించిన తరువాత కూడా సమయ పాలన, క్రమశిక్షణ, డబ్బు పట్ల శ్రద్ధ, సాటి నటులను ఆదుకునే దొడ్డ మనసు, నిర్మాత బాగుంటేనే సినీ రంగం బాగుంటుందనే విశాల భావనలను ఆయన ప్రదర్శించారు. నిర్మాతగా ఆయన పాటించిన ఆర్థిక క్రమశిక్షణను ఆ తర్వాతి కాలంలో మరెందరో నిర్మాతలు ఆదర్శంగా తీసుకుని జాగ్రత్తపడగలిగారు. ఏదో ఒక రాజకీయ పార్టీ, ఎవరో ఒక నేత యావత్ దేశం మీద పెత్తనం చెలాయించడానికి ఎన్టీఆర్ వ్యతిరేకి. కాంగ్రెస్‌ని, ఇందిరాగాంధీని ఎదిరించి నిలబడిన ధీశాలి ఆయన. ప్రతిపక్షాలన్నీ ఏకమై కాంగ్రెస్‌ని ఓడించాలన్న పిలుపునివ్వడమే కాదు, విజయవాడ వేదికగా జాతీయ, ప్రాంతీయ పార్టీల నాయకులందరినీ ఏక తాటిపైకి తెచ్చింది ఎన్టీఆర్. 1989లో ఆయన ఓడిపోకపోతే దేశ ప్రధాని అయిన తొలి దక్షిణాది నేత రికార్డు ఆయన పేరున నమోదు అయి ఉండేది. తెలుగు ఓటర్లు ఇచ్చిన పొరపాటు తీర్పు ఆ అవకాశం ఎన్టీఆర్‌కి ఇవ్వకపోయినా, తర్వాతి కాలంలో నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్ వంటి వాటన్నింటికీ ఎన్టీఆర్ స్ఫూర్తిప్రదాతగా నిలిచారు. నాటి కాంగ్రెస్ స్థానంలో నేడు బిజెపి ఉంది. ఇందిరాగాంధీ బదులు నరేంద్రమోదీ ఉన్నారు. ప్రాంతీయ పార్టీలన్నీ మోదీని ఢీకొనేందుకు చేస్తున్న యత్నాలన్నీ నాడు ఎన్టీఆర్ నిర్మించిన బాటలో జరుగుతున్నవే. పేద వర్గాల గురించి ఆలోచించి, వారి ఎదుగుదల కోసం తపించిన నేత ఎన్టీఆర్. పేదల ఆకలిని తీర్చే కిలో రెండు రూపాయల బియ్యం, పేదల శరీరాన్ని కప్పే జనతా వస్త్రాలు, పేదలకు నీడనిచ్చే ఇళ్ల నిర్మాణం జాతి ఆశించిన 'రోటీ, కపడా ఔర్ మకాన్' సమకూర్చడమే.


# అప్పులు, ఆత్మహత్యల సుడిగుండంలో కౌలు రైతులు

కౌలుదార్ల రక్షణ పేరుతో ప్రభుత్వాలు ప్రకటిస్తున్న ఏ ఒక్క పథకం వీరిని ఆదుకోవడంలేదు. అందువల్ల సొంత భూమి కలిగిన రైతుల సేద్యం ఖర్చుల కంటే కౌలు రైతుల ఖర్చులు దాదాపు రెట్టింపు అవుతున్నాయి. దీనితో కౌలుదార్లు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. తమకున్న కొద్దిపాటి భూమిని కూడా కోల్పోయి భూమి లేని నిరుపేదల్లో కలుస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యల్లో అత్యధికం కౌలు రైతులవే. ఈ వాస్తవ పరిస్థితులు ప్రభుత్వాలకు, పాలకులకు తెలియనివి కావు. అయినా కౌలు రైతులను వారు సరైన పద్ధతుల్లో ఆదుకోకపోవడం వెనుక పాలక వర్గాల సామాజిక, రాజకీయ ప్రయోజనాలు వున్నాయి. రాష్ట్రం మొత్తం సాగుభూమిలో సుమారు 49 నుండి 53 శాతం భూమిని కౌలు రైతులు సాగుచేస్తున్నారు. ఇందులో అత్యధికమంది సామాజికంగా వెనుకబడిన కులాలకు చెందిన భూమి లేని నిరుపేదలు. నకిలీ విత్తనాలు, ప్రకృతి వైపరీత్యాలు, పంటలకు గిట్టుబాటు ధరలు, పెట్టుబడి ఖర్చులు, రుణ సదుపాయం, మార్కెటింగ్ సమస్యల్లాంటి వాటికి అదనంగా నగదు కౌలు చెల్లించాల్సి రావడం కౌలుదార్లు ఎదుర్కొంటున్న అదనపు సమస్య. పంటల రకాలను, నేల స్వభావాన్ని బట్టి కౌలు రేట్లు వుంటున్నాయి. ప్రభుత్వాల ద్వారా రైతులకు అందుతున్న పంట రుణాలు, విత్తనాలు, ఎరువుల సబ్సిడీలు, రైతు బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం, రైతు భరోసా....వంటి ఏ సహాయం వీరికి అందడంలేదు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక వడ్డీకి అప్పులు చేసి సాగు చేయాల్సిన పరిస్థితి వీరిది.

కౌలుదార్ల రక్షణ పేరుతో ప్రభుత్వాలు ప్రకటిస్తున్న ఏ ఒక్క పథకం వీరిని ఆదుకోవడంలేదు. అందువల్ల సొంత భూమి కలిగిన రైతుల సేద్యం ఖర్చుల కంటే కౌలు రైతుల ఖర్చులు దాదాపు రెట్టింపు అవుతున్నాయి. దీనితో కౌలుదార్లు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. తమకున్న కొద్దిపాటి భూమిని కూడా కోల్పోయి భూమి లేని నిరుపేదల్లో కలుస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యల్లో అత్యధికం కౌలు రైతులవే. ఈ వాస్తవ పరిస్థితులు ప్రభుత్వాలకు, పాలకులకు తెలియనివి కావు. అయినా కౌలు రైతులను వారు సరైన పద్ధతుల్లో ఆదుకోకపోవడం వెనుక పాలక వర్గాల సామాజిక, రాజకీయ ప్రయోజనాలు వున్నాయి.

### గుర్తింపునకు నోచుకోని కౌలు రైతులు

రాష్ట్రంలో ఎంతమంది కౌలు రైతులు ఉన్నారో ప్రభుత్వం దగ్గర ఖచ్చితమైన లెక్కలు లేవు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వాలంటీర్ వ్యవస్థ వాటి ద్వారా పరిపాలన వ్యవస్థను గ్రామ కేంద్రంగా మార్చామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులకు కౌలు రైతులను గుర్తించడం పెద్ద కష్టమా? కౌలు రైతులను గుర్తిస్తే వారికి గుర్తింపు కార్డులు అందుతాయి. తద్వారా పంట రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీలు, పంట నష్టపరిహారాలు, రైతు భరోసా సహాయాలు అందే అవకాశాలు వుంటాయి. రాష్ట్రంలో 32 లక్షల మంది కౌలు రైతులు వున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో దాదాపు ఆరు లక్షల మంది వుండగా, మొత్తం కౌలుదార్లలో కోస్తా జిల్లాల్లోనే సుమారు 78 శాతం మంది వున్నారు. పూర్తిగా వర్షం




మీద ఆధారపడిన రాయలసీమ జిల్లాలో కూడా కౌలు రైతులు పెరుగుతున్నారు. రైతు స్వరాజ్య వేదిక అంచనా ప్రకారం రాష్ట్రంలో కౌలు సాగుచేస్తున్న వారిలో 50 శాతం మంది భూమి లేని నిరుపేదలు కాగా, ఎకరం లోపు స్వంత భూమి వున్నవారు 35 శాతం మంది. అంటే మొత్తం కౌలురైతుల్లో 85 శాతం మంది నిరుపేదలు. వీరిలో 89 శాతం మంది బిసి, ఎస్సీ కుటుంబాల వారు. వీరిని చిత్తశుద్ధితో ఆదుకోకుండా సామాజిక న్యాయం గురించి, వ్యవసాయం గురించి, రైతు భరోసా గురించి, నగదు బదిలీ గురించి ఎంత చెప్పినా ప్రయోజనం ఏమిటి ? రాష్ట్రంలో 32 లక్షల మంది కౌలు రైతులు వున్నట్లుగా వివిధ అంచనాలు చెబుతుంటే ప్రభుత్వ అనుకూల మీడియా ఏజెన్సీలు 2021లో 16 లక్షల 483 మంది కౌలుదార్లు వున్నట్లు అంచనా వేశాయి. వీరందరికి గుర్తింపు కార్డులు ఇస్తామని, పంట రుణాలు అందివ్వడంతో పాటు, పంట నష్టపరిహారం వాస్తవ సాగుదార్లకు అందేలా చేస్తామని గత ఎన్నికల ముందు వైసిపి నేత ప్రస్తుత ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం కౌలుదార్లకు సరైన న్యాయం చేయలేకపోయామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారు. తర్వాతనైనా కౌలుదార్లకు న్యాయం చేసింది లేదు. పాలకుల లెక్కల ప్రకారం 16 లక్షలకు పైగా వున్న కౌలుదార్లలో కేవలం 4,87,000 మందికి గుర్తింపు కార్డులు (సిసిఆర్‌సి) ఇవ్వాలని 2021లో లక్ష్యం పెట్టుకొని, లక్ష్యంలో సగం మందికి కూడా గుర్తింపు కార్డులు ఇవ్వలేక పోయారు. చిత్తూరు జిల్లాలో 1 శాతం, అనంతపురంలో 2 శాతం, శ్రీకాకుళంలో 6 శాతం, కడప జల్లాలో 14 శాతం కౌలుదార్లకు మాత్రమే ఈ కార్డులు అందాయి. ఈ లెక్కన 16 లక్షల మందికైనా గుర్తింపు కార్డులు అందాలంటే మరో పుష్కర కాలం ఎదురుచూడాలి. ఈ కార్డులు పొందిన వారిని సామాజిక తరగతుల వారీగా పరిశీలిస్తే వాస్తవాలు మరింత ఆశ్చర్యం కలిగిస్తాయి. కౌలుదార్లలో 29 శాతం మంది ఓ.సి లు వుండగా సిసిఆర్‌సి కార్డులు పొందినవారిలో వీరు 41 శాతంగా వున్నారు. కౌలుదార్లలో 40 శాతం మంది బి.సి లు వుంటే 28 శాతం మంది మాత్రమే పొందారు. కోస్తా జిల్లాల్లో భూయజమానులు వాస్తవ సాగుదార్లకు కాకుండా సాగులో లేని తమ బంధువులకు, తమ సామాజిక వర్గానికి చెందిన వారికి సిసిఆర్‌సి కార్డులు ఇప్పించినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ ధోరణి ఒక్క కోస్తా జిల్లాల్లోనే కాదు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కొనసాగుతుంది.

### పంట రుణాల్లో కౌలు రైతులకు ద్రోహం

2019-20 నుండి 2021-22 వరకు రాష్ట్రంలో 307.20 లక్షల మంది రైతులకు రూ. 4,37,828 కోట్లు వ్యవసాయ రుణాలుగా బ్యాంకులు ఇచ్చాయి. ఇందులో వాస్తవ సాగు ఆధారంగా కౌలుదార్లు పొందాల్సిన రుణాలు రూ. 2,32,914 కోట్లు. కాని కౌలు రైతులు పొందిన రుణాలు కేవలం రూ. 350 కోట్లు. పంటలు సాగు చేయని భూ యజమానులు సుమారు 2,32,564 కోట్ల రూపాయలు పంట రుణాలు పొందారు. వారిలో చాలామంది ఈ డబ్బుతో వ్యాపారాలు, కాంట్రాక్టులు, వడ్డీ వ్యాపారాలు, ప్రైవేటు విద్యాలయాలు, ఆసుపత్రుల లాంటివి నిర్వహిస్తూ భారీగా లాభపడుతున్నారు. కేంద్రం 2020-21లో రూ. 16.50 లక్షల కోట్ల పంట రుణాలు ఇచ్చినట్లు పార్లమెంట్‌లో ప్రకటించారు. ఈ సంవత్సరం రూ.18 లక్షల కోట్లు ఇస్తామన్నారు. దేశంలో సాగుదార్లలో 50 శాతం మంది కౌలు రైతులు వున్నారు. వీరికి అందే ప్రభుత్వ రుణ సదుపాయం నామమాత్రం. 67 వేల మంది కౌలుదార్లు వున్న అనంతపురం జిల్లాలో కేవలం 48 మందికి ఒక్కొక్కరికి సగటున రూ.29 వేల చొప్పున బ్యాంకు రుణాలు అందాయి. పంటలు సాగు చేయకుండా భూమి మీద యాజమాన్య హక్కు వుండడం వల్ల భూస్వాములు, ధనిక రైతులు ఒకవైపు కౌలుదార్ల నుండి నగదు కౌలు, మరోవైపు బ్యాంకుల నుండి తక్కువ వడ్డీకి పంట రుణాలు, ప్రభుత్వాలు ప్రకటించే పంటల పరిహారం, రైతు భరోసా లాంటివి పొందుతున్నారు. ఈ డబ్బుతో కొందరు వివిధ వ్యాపారాలు చేస్తూ ముప్పేట లాభపడుతుంటే కౌలు రైతులు కుదేలవుతున్నారు.

### పంట సాగు చేసిన వారికి పరిహారం అందదు

2019-20 నుండి 2022-23 వరకు రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల 30.86 లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ మే నెలలో కురిసిన వర్షాలు, తీవ్ర గాలుల వల్ల 7 వేల హెక్టార్లలో పంటలు, రెండు వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బ తిన్నాయని, ఇన్‌పుట్ సబ్సిడీ కోసం కనీసంగా రూ.288 లక్షలు అవసరమని అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపారు. ఈ నష్టంలో సగానికి పైగా కౌలుదార్లు నష్టపోయారు. భూమికి కౌలు చెల్లించడంతో పాటు, పంటల పెట్టుబడి, కుటుంబ శ్రమ మొత్తం కోల్పోయారు. అప్పుల భారం పెరిగిపోతుంది. ప్రభుత్వాలు ప్రకటించే పరిహారం, పంటల బీమా లాంటివి ఏవీ వీరి దరిదాపుల్లోకి రావడంలేదు. గత ప్రభుత్వం 2014-2019 వరకు సబ్సిడీ విత్తనాలకు, సున్నా వడ్డీకి, పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, ధాన్యం కొనుగోలు కోసం మొత్తం రూ. 5,942 కోట్లు బకాయి పెట్టినట్లు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటన్నింటిని చెల్లించడంతో పాటు, 2019 నుండి 2023 ఏప్రిల్ వరకు రూ. 1911.8 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా రైతులకు చెల్లించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి ఈ నెలలో ప్రకటించారు. ఇందులో వాస్తవ సాగుదార్లయిన కౌలు రైతులకు అందింది ఎంత? నిజమైన సాగుదార్లయిన కౌలురైతులకు ప్రభుత్వ సహాయం అందకపోతే వ్యవసాయం ఎలా బాగుపడుతుంది?

### కౌలు రైతుల ఆత్మహత్యలు

2016 నుండి 2021 వరకు దేశవ్యాప్తంగా 63,722 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మన రాష్ట్రంలో 2020లో 889 మంది, 2021లో 1065 మంది అంటే 14.5 శాతం అదనంగా రైతులు బలవంతంగా ప్రాణాలు తీసుకున్నట్లు అధికార లెక్కల చెబుతున్నాయి. వాస్తవ పరిస్థితి ఇంతకు రెండింతలు వుంటుంది. అనంతపురం జిల్లాలో ప్రభుత్వ లెక్కల ప్రకారమే గత నాలుగు సంవత్సరాల్లో 85 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వాస్తవ లెక్కల ప్రకారం సుమారు 294 మంది వున్నారు. పంటల పెట్టుబడి ఖర్చులు పెరగడం, గిట్టుబాటు ధరలు అందకపోవడం, ప్రభుత్వ రుణ సదుపాయం తగ్గిపోవడం, ప్రకృతి వైపరీత్యాలు, కౌలు చెల్లింపులు ఈ ఆత్మహత్యలకు ప్రధాన కారణాలుగా వున్నాయి. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ప్రభుత్వం చెల్లిస్తున్నట్లు చెబుతున్న రూ.5 లక్షల పరిహారం వాస్తవ సాగుదార్లయిన కౌలు రైతులకు అందడంలేదు. వీరి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోవడమే కాక, ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి అనాథలుగా మారుతున్నారు.

### చివరి సాగుదారుడు కౌలు రైతు

వ్యవసాయంలో చివరి సాగుదారులు కౌలు రైతులు. వ్యవసాయం మీద చివరి విశ్వాసాధారులు కూడా వీరే. స్వాతంత్ర్యానంతరం పాలకులు చేపట్టిన విధానాల వల్ల భూస్వాములు, ధనిక రైతులు గ్రామాల్లో భూములపై ఆధిపత్యం కొనసాగిస్తూనే పట్టణాలకు, నగరాలకు ఎగబాకి వ్యాపారులుగా, కాంట్రాక్టర్లుగా, వడ్డీ వ్యాపారులుగా, రియల్ ఎస్టేట్‌దారులుగా మారారు. వీరి పొలాలన్నీ కౌలుదార్లు సాగుచేస్తున్నారు. మధ్యతరగతి రైతుల్లో ఎక్కువ కాలం వ్యవసాయ కూలీల మీద ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వం అందించే సహాయాన్ని పొందుతూ, వ్యవసాయం గిట్టుబాటు కాక సాగు పట్ల నిరాసక్తతతో వుంటున్నారు. వీరిలో కొందరి పిల్లలు ఐటి లాంటి ఉద్యోగాలు చేస్తూ ఎక్కువ మొత్తాలను ఆర్జిస్తుంటే, వీరు మాత్రం గ్రామాల్లో వుంటూ వ్యవసాయ భూములను కౌలుకు ఇవ్వడం, కౌలుదార్లకు అవసరమైన పంట పెట్టుబడులకు, ఇతర అవసరాలకు వడ్డీకి అప్పులు ఇస్తూ ధనిక రైతులుగా మారుతున్నారు. చిన్న, సన్నకారు రైతులు తమకు వున్న కొద్ది పొలానికి తోడు కౌలు భూములు సాగు చేస్తూ గ్రామాలను వదలలేక, వ్యవసాయం తప్ప ఇంకో పనికి పోలేక, సామాజిక గౌరవం కోసం సాగు కష్టాల సుడిగుండంలో వున్నారు. కౌలు సేద్యం చేస్తున్న కౌలుదార్లను ఆదుకునే చర్యలు చిత్తశుద్ధితో చేపట్టకుండా వ్యవసాయాభివృద్ధి గురించి చెప్పేవన్నీ మోసపు మాటలుగా నిలిచిపోతాయి.

## వాడికి నేర్పు

వాడికి రెక్క లిచ్చావ్
చిట్టి పొట్ట కోసమో
బుజ్జి గూడు కోసమో..
ఎలాగూ ఎగురుతాడు

పర్వతపు శిఖరం దాకా ఎగరమనో
తనదైన జెండా ఒకటి
పాతేసుకోమనోజి
ఆ రెక్కలను ఎలాగూ నిమురుతావ్

దిశ అదొకటేనా
నిర్దేశించేది రెక్కలకు మాత్రమేనా..

కాలి గోళ్ళ కూ కాస్త నేర్పు..!

ఆడపిల్లల్ని తన్నుకుపోయి
గుచ్చి గుచ్చి గాయం చేసి
పొడిచి పొడిచి..ప్రాణం తీసేసేందుకా..
వాడికి గోళ్ళున్నది..?

కొమ్మలను కరుచుకునేందుకు కదా..!


నేర్పితే గీర్పితే..
కల్మషం లేకుండా కరగడం నేర్పు
అమానుషాలకు..ఆగడాలకు
ఆమడదూరముండేలా నేర్పు

తల్లిని చెలిని..అక్కను చెల్లిని
అక్కున చేర్చుకోవడం నేర్పు

ఆక్షేపణ..ఆరడి
కూల్చి..కాల్చే విధ్వంసమూ..
జీవనాలలోకి చొరబడటం కాదు..!

ఆద్యంతం..
ఆడబిడ్డలకు తోడుగా ఎగర నివ్వడం నేర్పు
!

వివక్ష లెరుగని
పిట్ట దొడ్డ మనసును
లోయలలో ఎగిరే..రెక్కల బలాన్ని
రహదారుల్లో సంచరించే..నిర్భీతిని
ఆడపిల్లల్లోకి ఒంపమని నేర్పు



అడ్డదిడ్డంగా ఎగిరితే
వాడి రెక్కలను తెగేసే అవకాశం
ఎప్పుడూ ఉందనే నేర్పు..!

– డా.దారల విజయ కుమారి

## నీతి నిజాయితీలకు నిలువుటద్దం ఒమ్మి నూకరాజు




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.జీవించినంతకాలం నీతి నిజాయితీలకు నిలువుటద్దంగా ఒమ్మి నూకరాజు నిలిచారని పలువురు కొనియాడారు. పారిశ్రామికవేత్తగా, రాజకీయ నాయకునిగా,మంచి వక్తగా పేరు పొంది,పెంకుల పరిశ్రమ రంగంలో ఎందరో ఉన్నత స్థితికి వెళ్ళడానికి ఆయన సహాయ సహకారాలు అందించారు అన్నారు. ఆయన స్ఫూర్తితో నే వారి కుమారుడు ఒమ్మి రఘురామ్ ముందుకు వెళుతూ స్వామి వివేకానంద విద్యా సంస్థల ద్వారా విలువలతో కూడిన విద్యానందిస్తున్నారన్నారు. రాజకీయ రంగంలో నిబద్ధత కలిగిన రాష్ట్ర స్థాయి నేతగా ఎదిగారన్నారు. కోడలు ఒమ్మి బిందుమాధవీ రఘురామ్ జగ్గంపేట జడ్పీటీసీగా సమాజానికి సేవ చేస్తున్నారన్నారు. వర్ధంతి సందర్భంగా ఒమ్మి రఘురామ్ స్వర్గీయ నూకరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పేదలకు ఒమ్మి రఘురామ్ చీరలు, మామిడి పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నుకరాజు గారి తమ్ముళ్లు ఒమ్మి సూర్యారావు, రామారావు కుటుంబసభ్యులతో పాటు %వీజుశ్ఎ%లు గొల్లపల్లి శ్రీను.చెరుకూరి జయరాజ్,ఆకుల శ్రీధర్,మరియు నీలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు, కాపవరపు ప్రసాద్,పచ్చిపులుసు వీరబాబు,కొల్లు ఏసు,గొల్లపల్లి ప్రసాద్, కరెడ్ల మణికంఠ,సానబోయిన సత్తిబాబు,ముల్ల మహామద్,ఇసరపు సురేష్,చెరుకూరి రాజ్ కుమార్,కొల్లు సతీష్,ద్వార సత్తిబాబు, కేతగిరి రఘు, బత్తిన అశోక్ ,బంటు బుజ్జిబాబు, ఇసరపు రాజు, ఇసరపు శ్రీను,ఇసరపు స్వామి, %చీఎ% బ్రహ్మం, దత్తి శ్రీనివాస్,పల్లా రాము, మక్కువ హరీష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



చౌడేపల్లి మండలం ప్రజా పాలన ప్రతినిధి:చౌడేపల్లి మండలం నందమూరి తారక రామారావు గారి 100 వ పుట్టినరోజు సందర్భంగా గౌరవనీయులైన చల్ల రామచంద్రారెడ్డి గారి ఆదేశాల మేరకు గువ్వల రమేష్ రెడ్డి, చిట్టి గారి పార్థసారథి కార్డ్ పేరి సుబ్రహ్మణ్యం రెడ్డి ఆధ్వర్యంలో పార్థసారథి ఫామ్ హౌస్ దగ్గర శతజయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మేమంటూ ఇస్తూ రాబోయే రోజుల్లో కార్యకర్తలని ఉత్తేజపరుస్తూ అదేవిధంగా బస్టాండ్ నందు ఎన్ టి రామారావు గారి శతజయంతి సందర్భంగా పటం కు పూజా కార్యక్రమం నిర్వహిస్తూ జోహార్లు అర్పిస్తూ స్వీట్లు పంచుతూ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కార్యక్రమానికి కుమార్ రెడ్డి మండల నాయకులు కాటిపేరు సుబ్రహ్మణ్యం రెడ్డి ప్రచార కార్యదర్శి ముని వెంకటప్ప బంజారా పల్లి బాబు పవన్ గిరి వెంకటరమణ ఆది ప్రభాకర ఎస్సీ సెల్ నెంబర్ పరుగుతున్న చంగల్ రాయుడు గని రెడ్డప్ప మునుస్వామి అనిల్ కళ్యాణ్ రాజంపేట అధికార ప్రతినిధి జయరాం విజయ్ తదితరులు పాల్గొన్నారు

## కుమారదేవంలో ఎన్.టి.ఆర్ శతజయంతి వేడుకలు



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమారదేవం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకుని ఈరోజు కుమారదేవం లో ఎన్.టి.ఆర్ విగ్రహం వద్ద వంద కేజీల భారీ కేక్ కట్ చేసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, తదనంతరం కొవ్వూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వట్టికూటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆ మహానుభావుడు స్థాపించిన పార్టీ కోసం మేమందరం అహర్నిశలు కష్టబడి మరలా తెలుగుదేశం పార్టీని పటిష్టపరిచి అధికారంలోకి తీసుకురావడమే మా ఏకైక లక్ష్యం గా పని చేస్తామని అన్నారు,అలాగే రాజమహేంద్రవరం జరిగే మహానాడు కు కుమారదేవం గ్రామం నుండి అభిమానులు, కార్యకర్తలతో భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో గోరిజాల సురేష్ ,గద్దే వాసు,కాండ్రు సుజన్ కుమార్,పల్లోతు బాలు, గోరిజాల బుజ్జియ్య,మంచాల వెంకయ్య, మద్దాల సత్తిబాబు, ఈరి కొండలరావు,మిద్దే బాపిరాజు,మిద్దే దుర్గారావు,కాట్రూ లక్ష్మణరావు, తిగిరిపల్లి సుబ్బారావు, చిడిపి కార్తీక్ బాబు,మల్లిపూడి నాంచారయ్య,లు పాల్గొన్నారు.

# శైవ ఆగమం ప్రకారం ప్రతిష్ట జరగాలని ఉత్తర్వులు జారీచేసిన స్టేట్ ఎండోమెంట్ కమీషనర్ కి దన్యవాదములు



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ ఆంధ్ర రాష్ట్రీయ ఆదిశైవ అర్చక సంఘం విన్నపము మేరకు ఎపి స్టేట్ ఎండోమెంట్ కమీషనర్ గారు పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామం లో వెంచేసి యున్న శ్రీ శంభు లింగేశ్వర స్వామి వారి దేవస్థానం లో స్వామి వారి ప్రతిష్ట శైవఆగమం ప్రకారమే డిపార్టుమెంటు వారు జరపవలెను అని వుత్తర్వులు ఇచ్చారు. ఈ విషయము పై కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ యనమండ్ర.సత్య సీతా రామ శర్మ (మురమళ్ల. రాంబాబు), రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి పత్రి అనిల్ కుమార్ గారికి ధన్యవాదములు తెలియజేస్తూ కమీషనర్ వారికి సంఘము తరుపున ధన్యవాదములు తెలియజేస్తున్నాము. ఈ సమావేశం లోశైవ ఆగమం ప్రకారము ప్రతిష్ట జరగాలని ఉత్తర్వులు జారీచేసిన స్టేట్ ఎండోమెంట్ కమీషనర్ కి దన్యవాదములు. శ్రీ ఆంధ్ర రాష్ట్రీయ ఆదిశైవ అర్చక సంఘం విన్నపము మేరకు ఎపి స్టేట్ ఎండోమెంట్ కమీషనర్ గారు పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామం లో వెంచేసి యున్న శ్రీ శంభు లింగేశ్వర స్వామి వారి దేవస్థానం లో స్వామి వారి ప్రతిష్ట శైవఆగమం ప్రకారమే డిపార్టుమెంటు వారు జరపవలెను అని వుత్తర్వులు ఇచ్చారు. ఈ విషయము పై కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ యనమండ్ర.సత్య సీతా రామ శర్మ (మురమళ్ల.రాంబాబు), రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి పత్రి అనిల్ కుమార్ గారికి ధన్యవాదములు తెలియజేస్తూ కమీషనర్ వారికి సంఘము తరువున ధన్యవాదములు తెలియజేస్తున్నాము. ఈ సమావేశం లోశైవ ఆగమం ప్రకారము ప్రతిష్ట జరగాలని ఉత్తర్వులు జారీచేసిన స్టేట్ ఎండోమెంట్ కమీషనర్ కి దన్యవాదములు. శ్రీ ఆంధ్ర రాష్ట్రీయ ఆదిశైవ అర్చక సంఘం విన్నపము మేరకు ఎపి స్టేట్ ఎండోమెంట్ కమీషనర్ గారు పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామం లో వెంచేసి యున్న శ్రీ శంభు లింగేశ్వర స్వామి వారి దేవస్థానం లో స్వామి వారి ప్రతిష్ట శైవఆగమం ప్రకారమే డిపార్టుమెంటు వారు జరపవలెను అని వుత్తర్వులు ఇచ్చారు. ఈ విషయము పై కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ యనమండ్ర.సత్య సీతా రామ శర్మ (మురమళ్ల.రాంబాబు), రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి పత్రి అనిల్ కుమార్ గారికి ధన్యవాదములు తెలియజేస్తూ కమీషనర్ వారికి సంఘము తరువున బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్, చందలూరి వెంకట మల్లేశ్వర పవన్ కుమార్, కారంచేటి శ్రీనివాస కుమార్, బెల్లంకొండ సుబ్బారావు, బెల్లంకొండ నరసింహారావు, మామిళ్ళపల్లి శ్రీనివాస మూర్తి, కొండకావూరి ప్రేమ్ కుమార్, కొడవటిగంటి పార్వతయ్య, కొండకావూరి వేణు, హరినాధశర్మ తదితరులు దన్యవాదాలు తెలియ జేయుటం జరిగింది.

## మహానాడుకు భారీగా తరలి వెళ్ళిన తెలుగు తమ్ముళ్లు



నరసాపురం, మే 28 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు రెండవ రోజు ఆదివారం నరసాపురం నియోజకవర్గం నుండి తెలుగు తమ్ముళ్లు భారీగా తరలి వెళ్లారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, తెదేపా సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడుల ఆధ్వర్యంలో స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయం నుండి సుమారు పదివేల మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బస్సులు, కార్లు, మినీ బస్సులు తదితర వాహనాలలో ఆదివారం రాజమండ్రిలో నిర్వహిస్తున్న మహానాడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు తరలి వెళ్లారు. ఈ వాహన ర్యాలీని తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు జండా ఊపి ప్రారంభించారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం





కారంపూడి...మే28...ప్రజాపాలన... ప్రతినిధి... పట్టణంలోని వడ్డెర కాలనీ లో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైంది బాధితులు బత్తుల మరియమ్మ తెలిపిన వివరాల ప్రకారం 5 సవర్ల బంగారం ఐదు లక్షల డబ్బులు 20 తులాల వెండి వీటితోపాటు గృహ సామాగ్రి కాలిపోయినట్లు బాధితురాలు తెలిపారు స్థానికులు సమాచారం మేరకు మంటలను అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకునేసరికి స్థానికులు మంటలు అదుపు చేశారు.

# విద్యార్థులకు యోగాలో శిక్షణ



నరసాపురం, మే 28 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులలో భాగంగా ఆదివారం బాల బాలికలచే పుస్తక పఠనం, పుస్తక సమీక్ష నిర్వహించారు. అనంతరం బాల బాలికలకు ఉపాధ్యాయుడు గెలిచి శ్రీనివాస్ యోగా, మెడిటేషన్ క్లాసులు నిర్వహించారు. కెరీర్ గైడెన్స్ మరియు నీతి కథలు చెప్పడం నిర్వహించారు. పట్టణానికి చెందిన విజయలక్ష్మి కంటి ఆసుపత్రికి చెందిన నేత్ర వైద్యులు డాక్టర్ సాంబమూర్తి ఆధ్వర్యంలో బాలబాలికలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినారు. ఆస్పత్రి సిబ్బంది ఆలీ, ఖరార్ తదితరులు పాల్గొని విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. విరామ సమయంలో బాల బాలికలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాస్, జీవన్ కుమార్, ఆస్పత్రి సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, లైబ్రరీయన్ కే.జే.ఎస్ఎ.ల్ కుమారి పాల్గొన్నారు.

## కార్యం ఏదైనా కబురు అందితే అరక్షణమైన ఆగకుండా కార్యకర్త చెంత కు డా.చదలవాడ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 28 (ప్రజాపాలన ప్రతినిధి.): కార్యం ఏదైనా కబురు అందితే అరక్షణమైన ఆగకుండా కార్యకర్త చెంత కు డా.చదలవాడ. నరసరావుపేటలో డా.చదలవాడ అరవింద బాబు నియోజకవర్గ ఇన్-ఛార్జ్ అయిన నాటి నుండి వైద్య రంగాన్ని,రాజకీయ రంగాన్ని రెండు కళ్ళుగా భావించి ప్రజలకు సేవ చేస్తున్నారు.ఎంత ముఖ్యమైన పనులు ఉన్నా కార్యకర్తలు శుభకార్యాలకు ఆహ్వానిస్తే తప్పకుండా హాజరై కార్యకర్తలకు ఆశీర్వచనాలు అందిస్తారు.కార్యం ఏదైనా కబురు అందితే అరక్షణమైన ఆగకుండా కార్యకర్తల చెంతకు చేరుకొని ఆశీర్వచనాలు అందిస్తారు.తన క్షేమం మరిచి రాత్రింబవళ్లు కార్యకర్తల సంక్షేమం కోసం డా.అరవింద బాబు కృషి చేస్తున్నారు.డా.అరవింద బాబు రాజకీయ నాయకుడు అవుతాడో లేదో తెలియదు కానీ మా మనసులు గెలుచుకొని ప్రజా నాయకుడు అయ్యాడని నరసరావుపేట ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఐరిష్ విధానం ద్వారా బియ్యం పంపిణీ చేసిన ప్రభు త్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మే28 ప్రజాపాలన ప్రతినిధి: నియో జకవర్గ వ్యాప్తంగా ఎండీయూ వాహనాల ద్వారా ఇం టింటికీ రేషన్ సరుకులు అందజేస్తున్న 64 రేషన్ వె హికల్స్ సిబ్బందికి ఆర్డిఓ రవీంద్ర బాబుతో కలిసి ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ సభ్యులు సా మినేని ఉదయభాను ఐరిష్ పరికరాలను అందజేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌ కర్యార్థం ఎండీయూ వాహనాల ద్వారా ఇంటింటికీ రే షన్ సరుకులు అందజేస్తున్నరని అయితే కొందరికి వే లిముద్రలు పడకపోవడంతో రేషన్ తీసుకునేందుకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి అధికారులు తీసుకురావడంతో ఐరిష్ పరికరాలను సి ద్ధంచేసి అందివ్వడం జరిగింది అని దీని ద్వారా వేలి ముద్ర పడకపోతే ఐరిష్ ద్వారా లేదా ఆధార్ ధ్రువీకర ణ ద్వారా రేషన్ సరుకులు ఇవ్వడానికి సులువుగా ఉంటుందని తెలిపారు.ఇంటింటికీ రేషన్ పంపిణీ వ్య వస్థలో వృద్ధులు, పిల్లల వేలిముద్రలు సరిగా పడని కారణంగా ఐరిష్ విధానం అమల్లోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లు నాగరాజు,వైకుంఠరావు, మానస తదితరులు పా ల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు సిగ్గు లేకుండా ఎన్టీఆర్ విగ్రహాలకు పూలదండలు వేస్తున్నాడు



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మే 28 (ప్రజా పాలన ప్రతినిధి): ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచిన చేతులతోనే సిగ్గు లేకుండా ఎన్టీఆర్ విగ్రహానికి, పూలమాల వేయటం, దండం పెట్టటం చంద్రబాబుకే చెల్లుతుందని నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం విలేకరుల తో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2014 కు ముందు 600 పై చిలుకు హామీలతో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఒకటంటే ఒకటి అయినా అమలు చేశావా చంద్రబాబు.ఈ మహానాడులో నైనా ఎన్టీఆర్ పై సస్పెండిని ఎత్తేస్తూ ఆయన పై చెప్పులేసినందుకు క్షమాపణ కోరుతూ టిడిపి తీర్మానం చేయగలవా, సిగ్గు శరం లేని వ్యక్తి ఎవరన్నా ఉన్నారంటే అతనే చంద్రబాబు నాయుడు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు ఏనాడైనా ప్రజల కోసం ఆలోచించాడా. ఎన్టీఆర్ పై కపట ప్రేమ చూపుతూ మహానాడు వేదికపై ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఎన్టీఆర్ గురించి మాట్లాడుతున్నాడు అంటే ఇంకా ప్రజలు చంద్రబాబు మాటలు నమ్ముతారాని అనుకుంటున్నారని అన్నారు. ప్రజల సంక్షేమం కొరకు పాటుపడే నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు ఆంధ్రప్రదేశ్ నుండి ఎంతోమంది పిల్లలు విదేశాలకు వెళ్లి ఉద్యోగాలు సంపాదించుకొని స్థిరపడ్డారని ఆ ఘనత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దని అన్నారు . తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ గుర్తుకు రాలేదని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ తెగ గుర్తుకు వస్తున్నాడని చంద్రబాబుది ఊసరవెల్లి రాజకీయం అన అన్నారు.

## ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానును మర్యాద పూర్వకంగా కలిసిన పులిచింతల ప్రాజెక్టు కంట్రోల్ ఆ పరేటర్స్



జగ్గయ్యపేట మే 28 ప్రజాపాలన ప్రతినిధి పులి చిం తల ప్రాజెక్టు కంట్రోల్ రూమ్ ఆపరేటర్స్ గా 24 మంది సిబ్బందినీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కృ షితో రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ లో చేర్చిన సందర్భం గా ఆదివారం ఆయనను మర్యాదపూర్వ కంగా కలిసి సన్మానించారు.

# జూన్ 4న చలో కొత్తగూడెం కార్యక్రమం విజయవంతం చేయండి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు




బోనకల్ మే 28 ప్రజా పాలన ప్రతినిధి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం జూన్ 4న కొత్తగూడెంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజా గర్జన బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులుపిలుపునిచ్చారు. రాపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జూన్ 4న కొత్తగూడెంలో ప్రకాశం స్టేడియంలో జరగనున్న ప్రజా గర్జనకు వేలాదిగా తరలి రావాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించడం కోసమే ప్రజా గర్జన చేపట్టామన్నారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అవుతున్న ప్రజా సమస్యలు ఇంకా అపరిష్కారంగానే ఉన్నాయన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ తక్కువకి అమ్మివేస్తున్నారని అయన విమర్శించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారం మోపుతూ అధిక మొత్తంలో గడించి కార్పొరేట్ శక్తులకు దారాదుత్వం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక వ్యతిరేక చట్టాల తీసుకువచ్చి అనేక ఇబ్బందులను గురి చేస్తున్నారని ఆయన వాపోయారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామన్నా మోడీ కనీసం సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదాన్నారు. రాష్టంలో మైనారిటీ బీసీ ఎస్టీ కార్పొరేషన్లకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధులు కేటాయించి , విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను సకాలంలో అందించాలన్నారు. అసంఘటితరంగా కార్మికులకు పిఎఫ్ పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని, స్కీం వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హులైన వారందరికీ పెన్షన్లు రేషన్ కార్డులు మంజూరు చేయాలని, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణ సౌకర్యం, పూడు భూముల పట్టా పంపిణీ, కౌలు రైతుల భద్రత భరోసా, సింగరేణి ఆర్టీసీ జిపిఎస్ రెండో ఏఎన్ఎం లు, తదితర ఉద్యోగులను పర్మినెంట్ చేయడంతో పాటు వారి జీతభత్యాలు పెంచాలని తదితర డిమాండ్ల ను పరిష్కరించాలని ప్రజా గర్జన ద్వారా ప్రభుత్వానికి తెలియజేయునున్నట్లు ఆయన వివరించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు మేరకు గిట్టుబాటు ధరలను కల్పించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంటలకు బీమా సౌకర్యం కల్పించాలన్నారు. జూన్ 4న జరిగే ప్రజా గర్జనకు నేటి నుండి గ్రామ గ్రామాన పరచారం చేయటంతో పాటు వారి సమస్యలను కూడా తెలుసుకోనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ధరణి సమస్యలు తెలుసుకోవడానికి జూన్ 4 తర్వాత సిపిఐ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొని పోరాడతామన్నారు. జనరల్ బాడీ అనంతరం ప్రజా గర్జన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి ఆకన పవన్, ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు కొనకోళ్ల శైలేంద్ర చారి, సాధన పల్లి అమరునాథ్, మండల నాయకులు ఏనుగు రవి, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఏనుగు రామకృష్ణలి తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ షెడ్యూల్ కులాల సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



మేడిపల్లి, మే28(ప్రజాపాలన ప్రతినిధి) : షెడ్యూల్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. చిలుకానగర్లోని మాల,మాదిగ సోదరుల కలయికతో ఏర్పడినటువంటి కమిటీ షెడ్యూల్ కులాల సేవా సంఘం నూతన కమిటీ,ఈ కమిటీలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నూతన కమిటీ ఎన్నిక జరుగుతుంది. ఇందులో భాగంగా ఆదివారంనాడు నూతన కమిటీ ఎన్నిక జరిగింది. షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్షులుగా కొంఢ్ర రాములు, ప్రధాన కార్యదర్శిగా పల్లాటి డేవిడ్, కోశాధికారిగా మొగిలి పాక రామ్ చందర్, ఉప కోశాధికారి అల్లిబిల్లి మహేందర్, ఉపాధ్యక్షులు మారపాక సాయిలు, పార్నంది నర్సింగరావు, కొంగరి రామచందర్, సంయుక్త కార్యదర్శిలుగా జేమ్స్, నక్క సుందర్ ప్రచార కార్యదర్శులు కుతల రామకృష్ణ రాపోలు యుగేందర్, రావుల శ్రీనివాస్ , వజ్జల మల్లేష్ , కార్యవర్గ సభ్యులు బెజ్జం రవికుమార్, ఎం దానయ్య, ఏం ప్రభాకర్ , మామిడి పోచయ్య, అల్లూరి బాబురావు, సలహాదారులు బీబీ నరసింహ, చింతల ఐలయ్య, కే యాదగిరి, షామీర్పేట్ చంద్రయ్య, పొడిశెట్టి కృష్ణ, పల్నాటి కృష్ణయ్య, రామంచర్ల బలరాం, పల్లె రాములు, అంతగల అశోక్ , వజ్జల ఆంజనేయులు, మారపాక నాగయ్య, జేరిపోతుల చంద్రయ్య, వాతాల యాదగిరి, బొల్లం లక్ష్మణ్ ,ఫడిగం రాంనర్సయ్య, పల్లె నర్సింగరావు, అంజన్ కుమార్ లు ఎన్నికయ్యారు.

## పాదాచారుడికి ద్విచక్రవాహనం ఢీ



శంకరపట్నం మే 28 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం తాడికల్ కి చెందిన కొరిమి వెంకటయ్య అనే వ్యక్తి ఆదివారము తాడికల్ వద్ద రోడ్డు దాటుతుండగా ఇదే గ్రామానికి చిట్యాల కుమారస్వామి కేశవపట్నం వైపు వెళ్తుండగా వెంకటయ్య అడ్డురాగా అతన్ని ఢీకొట్టారు. ఈ సంఘటనలో కుమారస్వామి భార్య తో పాటు వెంకటయ్యకు కూడా తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది సతీష్, గోపికృష్ణలు క్షతగాత్రులను ప్రధమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

## శంకరపట్నం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు




శంకరపట్నం మే 28 ప్రజాపాలన రిపోర్టర్: విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ వెంకట్ ఫౌండేషన్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గంప వజ్రమ్మ విద్యా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, వెంకట్ ఫౌండేషన్ అధిపతి హాజరయ్యారు. ఆదివారం కరీంనగర్ లోని ఓ ప్రైవేటు హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా శంకరపట్నం తెలంగాణ ఆదర్శ పాఠశాల నందు చదివి గత పదవ తరగతి పరీక్షలలో 10 జిపిఏ సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రం, 3000 రూపాయల నగదు పురస్కారం అందజేశారు, అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్, బోధనా సిబ్బందిని ప్రశంసించి, సన్మానించారని ప్రిన్సిపల్ చిట్టాజ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గంప శ్రావణి, ప్రజ్ఞాని, కొయ్యడ హన్సిక, గాజుల మనోజ్ఞ, ఆదిభ ఫిర్దోసి, ఉపాధ్యాయుడు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని కణం వీర్ సావార్కర్ జయంతి




చేవెళ్ల మే 28, (ప్రజాపాలన):దేశంకోసం హిందూ సమాజం కోసం ప్రజల శ్రేయస్సుకోసం అహర్నిశలు పరితపించిన నిస్వార్థ స్వతంత్ర వీరుడు శ్రీ వినాయక్ దామోదర్ సావర్కర్ జయంతిని చేవెళ్ల మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి మాట్లాడుతూ,మాతృభూమి కోసం మరణం కూడా జననం లాంటిదే.బ్రిటీష్ అధికారాన్ని ధిక్కరించి స్వాతంత్ర్య పోరాటం చేసిన విప్లవ వీరుడు ఎందరో స్వాతంత్ర్య సమర యోధులకు స్ఫూర్తినిచ్చిన ధీరుడు, సంఘసంస్కర్త హైందవ సమాజాన్ని జాగృతపర్చిన మహనీయుడు శ్రీ వినాయక్ దామోదర్ సావర్కర్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకోవడం దేశభక్తి గల ప్రతి భారతీయుడి కర్తవ్యం అని అన్నారు. అతడు జ్వలించే అగ్ని పర్వతం అతని ఉపన్యాసాలు వింటే అతనికి షేక్ హ్యాండ్ ఇచ్చిన వారిలో దేశభక్తిఉప్పొంగుతుంది. నేను ఎవ్వరికి భయపడను కానీ హిందువులై ఉండి హిందూ ధర్మాన్ని వ్యతిరేకించే హిందూ ద్రోహుల గురించే నా భయం,బాద అని హిందువులు చైతన్యం కావాలని లేదంటే మన మనుగడ కష్టం అని చాటి చెప్పిన వ్యక్తి వీర్ సావర్కర్ గారు.బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేస్తే అండమాన్ జైలులో కఠిన కారాగార శిక్ష బాత్ రూం, కిటికీ కూడా లేని చీకటి గదిలో 11 సంవత్సరాల పాటు శిక్ష అనుభవించారు. భారత స్వాతంత్ర సంగ్రామంలో హింసను హింసతోనే ఎదుర్కోవాలనే విశ్వాసంతో, మాతృభూమి సేవలో నవ్వుతూ నవ్వుతూ జీవితాన్ని బలిదానం చేయగల దృఢ సంకల్పంతో, ఆంగ్లేయులను ఎదిరించిన విప్లవ వీరులకు ఎందరికో స్ఫూర్తి ప్రదాత లిశ్రీ వినాయక దామోదర్ సావర్కర్లి గారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కుంచం శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తి సత్యనారాయణ, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బండారి చంద్రశేఖర్ రెడ్డి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మల్గారి మధుకర్ రెడ్డి, బీజేవైఎం ఉపాధ్యక్షులు చేగూరి ప్రవీణ్ రెడ్డి, ఓ బి సి మండల నాయకులు చాకలి శ్రీనివాస్, బీజేవైఎం నాయకులు నల్ల నవీన్ రెడ్డి, రాము,బాల్ రాజ్ పాల్గొన్నారు..

# రియల్ ధరలు తగ్గే అవకాశం..

హైదరాబాద్, మే 28, :తెలంగాణ ప్రభుత్వం జీవో నెం.111ను రద్దు చేయడంపై పెద్ద దుమారమే రేగుతోంది. హైదరాబాద్ చుట్టపక్కల ప్రాంతాల అభివృద్ధికి జీవో 111 అడ్డుగా ఉంటుందని, అందుకే ఈ జీవోను ఎత్తివేస్తున్నట్లు కేబినెట్ భేటీలో నిర్ణయించారు. ఈ జీవో రద్దుతో హైదరాబాద్ కు అత్యంత చేరువలో ఉన్న భూములను వ్యవసాయేతర కార్యకలాపాలకు వినియోగించుకునేందుకు అనుమతిలేక ఇబ్బందిపడుతున్న గ్రామాల వారికి ఎంతో ఉపయోగం ఉంటుందని ప్రభుత్వం చెబుతోంది. హైదరాబాద్ కు తాగు నీరు అందించేందుకు నిజాం పాలకుల సమయంలో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్లను నిర్మించారు. ఈ జలాశయాల? కలుషితం, కబ్జా కాకుండా కాపాడుకునేందుకు 1996లో అప్పటి ప్రభుత్వం జీవో 111 తీసుకొచ్చింది. ప్రస్తుతం హైదరాబాద్ తాగునీటి అవసరాలు గండిపేట్, హిమాయత్ సాగర్పై ఆధారపడి లేదని, కృష్ణా, గోదావరి జలాల ద్వారా నగర ప్రజల తాగునీటి అవసరాలు తీరుతున్నాయని భావించిన ప్రభుత్వం... 111 జీవోను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో నగర విస్తరణకు అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది. ఈ జీవో పరిధిలోని లక్షల ఎకరాలు అందుబాటులోకి వస్తే భూముల ధరలు తగ్గుతాయని నిపుణులు అంటున్నారు.జీవో 111 రద్దు రియల్ ఎస్టేట్ రంగంపై ప్రభావం చూపుతోందని కొందరు అభిప్రాయపడుతున్నారు. హైదరాబాద్ లో జీవో 50ని ప్రవేశపెట్టే సమయంలో నిర్మాణ సంస్థలతో ప్రభుత్వం పలుసార్లు చర్చించింది. అదేవిధంగా కూల్ రూఫ్ పాలసీ ప్రవేశపెట్టే సమయంలో నిర్మాణ సంఘాలతో చర్చించారు. వారి సలహాలు, సూచనలు తీసుకుని విధివిధానాలు రూపొందించారు. అయితే జీవో 111 రద్దు విషయంలో నిర్మాణ నిపుణులతో చర్చించలేదన్న విమర్శలు వస్తున్నాయి. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ను ప్రభావితం చేసే ఈ నిర్ణయంపై ప్రభుత్వం ఎటువంటి సూచనలు తీసుకోలేదని విమర్శలు వస్తున్నాయి. జీవో రద్దుపై ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని నిర్మాణ సంఘాలు అంటున్నాయి.గతంలో సుప్రీంకోర్టు సైతం 111 జీవోను సమర్థించింది. ఈ జీవో వ్యవహారం ప్రస్తుతం ఎన్జీటీ, హైకోర్టు పరిధిలో ఉంది. 2022 సెప్టెంబరులో 111 జీవోను ఎత్తివేయలేదని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చింది. జంట జలాశయాలకు మురుగునీరు రాకుండా చర్యల్ని తీసుకుంటామని చాలాసార్లు చెప్పారు. మాస్టర్ ప్లాన్ మార్పు చేసి 111 జీవోను అమలు చేస్తామని ఇన్నాళ్లు చెప్పిన ప్రభుత్వం.. సడెన్ గా జీవో రద్దు నిర్ణయాన్ని తీసుకుంది. 111 జీవో రద్దుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదలైన తర్వాతే స్పందిస్తామని పలు నిర్మాణ సంఘాలు చెబుతున్నాయి. ఈ జీవో ఎత్తివేత రియల్ ఎస్టేట్ రంగానికి దెబ్బే అంటున్నారు.ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలు కాలుష్యం కాకుండా ఉండేందుకు ఉమ్మడి ఏపీలో 111 జీవో తీసుకొచ్చారు. ఆ జలాశయాల చుట్టూ 10 కిలోమీటర్ల పరిధిలో అన్ని రకాల నిర్మాణాలు నిషేధిస్తూ జీవో తెచ్చారు. అయితే ఈ జీవో కారణంగా ఆ ప్రాంతం అభివృద్ధి చెందడంలేదని ప్రభుత్వం వాదన. ఈ జీవో పరిధిలోకి వచ్చే 84 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అంటోంది. ప్రస్తుతం ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నీటి అవసరం హైదరాబాద్ నగరానికి పెద్దలేదని అంటోంది. అందుకే 84 గ్రామాలను అభివృద్ధి చేసే ఉద్దేశంతో, హైదరాబాద్ నగరాన్ని మరింత విస్తరించేందుకు జీవో 111 రద్దు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇకపై ఈ 84 గ్రామాల్లో ఎలాంటి ఆంక్షలు ఉండవని, హెచ్ఎండీఏకు సంబంధించిన నిబంధనలే వర్తిస్తాయని స్పష్టం చేసింది. అయితే ఈ జీవో రద్దుతో ఆక్రమణలు, కబ్జాలకు అవకాశం కల్పించినట్లు అవుతుందని దీంతో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ మనుగడే ప్రశ్నార్థకం అవుతోందని ప్రతిపక్షాలు, పర్యావరణ వేత్తలు ఆరోపిస్తున్నారు. జీవో రద్దు నిర్ణయంపై కోర్టులను ఆశ్రయిస్తా?మంటున్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



బోనకల్, మే 28 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామ శివారు లో ఎన్ఎస్పి కాలువ సమీపంలో ఆదివారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు గ్రే కలర్ 3/4 వ షార్ట్ , నలుపు, తెలుపు తీసివేసిన టీ షర్టు ధరించి ఉన్నాడు. మృతుడి ముఖం కుళ్ళిపోయి ఉండడంతో గుర్తుపట్టలేక పోతున్నామని పోలీసులు తెలిపారు. వెంటనే పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరణించిన వ్యక్తి వివరాలను తెలుసుకోవడానికి వీలైనన్ని ప్లాట్ఫారమ్లలో దీన్ని ప్రచురించాలని వారు తెలిపారు. ఎవరైనా మృతదేహాన్ని గుర్తిస్తే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని ఎస్సై తేజావత్ కవిత తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా ఎన్టీ రామారావు శతజయంతి వేడుకలు



మేడిపల్లి, మే28 (ప్రజాపాలన ప్రతినిధి): దివంగత మాజీ ముఖ్యమంత్రి,విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు (100వ) శత జయంతి వేడుకలను ఉప్పల్లోని చిలకానగర్ డివిజన్లో డివిజన్ టీడీపీ అధ్యక్షులు పబ్బతి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు చిలుకానగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు టీడీపీ జెండాను ఎగురవేసి, మహానీయుడైన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఎన్టీ రామారావు ప్రజలకు చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్, సీనియర్ నాయకులు ఇమామ్, కాసిమ్, దండుగుల స్వామి, నీరుకొండ సతీష్ బాబు, పుణ్యకోటి శాస్త్రి, క్రిష్ణ రెడ్డి, బంక రమేష్ మరియు ఉప్పల్ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు బజారు హేమంత్ గౌడ్, ఉపాధ్యక్షులు మౌలాలి, మధు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల కోసం బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



మేడిపల్లి, మే28 (ప్రజాపాలన ప్రతినిధి)ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా డివిజన్ గాంధీ నగర్ కు చెందిన నిరుపేద వృద్ధుడు యాదయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆయన అంత్యక్రియల కోసం బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ గూడ ఇంద్రయ్య, బస్తీ పెద్దలు మహేష్, బిక్షపతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు




శంకరపట్నం మే 28 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేంద్రంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఆరిఫ్ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఆరిఫ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు చలనచిత్ర పరిశ్రమలోనే ఒక సంచలనంగా, అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నాటి రాష్ట్ర రాజకీయాల్లో ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకున్న మహా నాయకుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొంగోని శ్రావణ్, యేం హెచ్ పి ఎస్ నాయకుడు సముద్రాల సంపత్, తెలుగు యువత నాయకుడు బొంగోని చందు గౌడ్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమనులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌తో కేసీఆర్‌కు సారూప్యత: జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్



మధిర మే 28 ప్రజాపాలన ప్రతినిధి: పాలనలో ఎన్టీఆర్ తో కెసిఆర్ కు సారూప్యత ఉందని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసిన ఘనత ఎన్టీఆర్ దేనని అలాగే ధరణి పోర్టల్ ద్వారా రైతులకు తమ సొంత హక్కులను కల్పించిన ఘనత కేసిఆర్దేనని కమల్ రాజ్ అన్నారు. తెలుగువారి ఆత్మ అభిమానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు అన్నారు. దేశ రాజకీయాలను శాసించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొండబాల కొనియాడారు.


## పరోపకారం -మహోద్యేయం

### అనారోగ్యబాధితునికి బియ్యం వితరణ




మధిర మే 28 ప్రజా పాలన ప్రతినిధి: మధిర పట్టణం అజాద్ రోడ్డులో ప్రముఖ సామాజిక సేవకులు (మధిర ఆశ మిత్ర ) ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య ఆధ్వర్యంలో మధిరలో ఉంటున్న ఒక అనారోగ్యం బాధితునికి ఒక నెలకు సరి పడ సాంబమసూరి బియ్యం జాతీయస్థాయి ఆధ్యాత్మిక గురువు ఆంధ్రప్రదేశ్ ఏలూరు కు చెందిన బ్రదర్ ముద్దే మోసే గారి చేతులు మీదగా ఆ వ్యక్తి కి కొండయ్య గృహ ప్రాంగణంలో అందజేశారు. అదేవిధంగా ప్రతి నెల ఆశ బాధితుల కుటుంబములకు పునరావాస సహాయంలో భాగంగా వివిధ దాతలు ద్వారా అందించే కార్యక్రమంలో ఈ రోజు దెందుకూరుకు చెందిన రైతు కూటింభికులు కమ్మ జన సంఘం సభ్యులు ఎడ్లపల్లి బాలకృష్ణ గారు వితరణ చేయగా వీటిని కొండయ్య అవ్యక్తికి అందించినారు. బ్రదర్ మోసే మందులకు కొంత డబ్బులు అందజేసినారు. ఈ సందర్భంగా మోసే మాట్లాడు తూ ఆపదలో వున్న ఎదుటి మనిషిని అదుకొవటం భగవంతుని సేవతో సమానం అని ఈ లాంటి ధర్మకార్యక్రమం లు ప్రతి ఒక్క రు చేయాలి అని వివరించినారు. ఈ కార్యక్రమం లో సంఘ సేవకులు బాబురావు టీ జీవరత్నం టీ బాలరాజు డేవిడ్ లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మధిరలోని పొంగులేటి శ్రీనన్న క్యాంప్ కార్యాలయం మీద గుర్తు తెలియని వ్యక్తులు దాడి



మధిర మే 28 ప్రజాపాలన ప్రతినిధి :మున్సిపాలిటీ పరిధిలోఆదివారం నాడుసాయి నగర్ కాలనీ నందు పొంగులేటి శ్రీనన్న క్యాంప్ కార్యాలయం మీద గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. రాత్రి సమయంలో వచ్చి అక్కడ ఉన్న పూల కుండీలను పగలకొట్టి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఫ్లెక్సీలు చింపుతుండగా చుట్టుపక్కల వాళ్ళు అరవగా వెంటనే అక్కడ నుండి పరారయ్యారు అని స్థానికులు చెప్పారు. ఈ విషయంపై పొంగులేటి శ్రీనన్న అనుచరులు మండిపడ్డారు. పిరికిపందలు లాగా కాంప్ కార్యాలయం మీద దాడి చేయడం కరెక్ట్ కాదు అని అదేవిధంగా పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేస్తాం అని తెలిపారు.

## జింకలరంగమ్మ దిశ దినకర్మ హాజరైన మున్సిపల్ వైస్ చైర్మన్ విద్యాలత వెంకటరెడ్డి



మధిర రూరల్ మే 28 ప్రజాపాలన ప్రతినిధి మండలంలోని రాయపట్నం గ్రామంలోని ఆదివారం నాడు జింకల రామ్మూర్తి, మధిర మున్సిపల్ వార్డు ఆఫీసర్ తల్లి జింకల రంగమ్మ దశదినకర్మకు శ్రీమతి విద్యాలతా వెంకటరెడ్డి హాజరు అయి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి రంగమ్మ గారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారి వెంట జింకల కోటేశ్వరరావు, జింకల రామ్మూర్తి మురళి, సురేష్, మెట్టు జగదీష్ తదితరులు ఉన్నారు.

## జోరుగా కొనసాగుతున్న హాథ్ సే హాథ్ జోడో యాత్ర

### తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి :సూరంసెట్టి కిషోర్



మధిర, మే 28 ప్రజా పాలన ప్రతినిధి: నియోజకవర్గ శాసనసభ్యులు లిమల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర మండలంలో కంభంపాడు గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సాదినేని కోటేశ్వరరావులి గ్రామ కాంగ్రెస్ నాయకులు లిమువ్వ వెంకయ్య బాబులి ఆధ్వర్యంలో లిహాథ్ సే హాథ్ జోడోలి యాత్రలో భాగంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంసెట్టి కిషోర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటి ఇంటికి తిరుగుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రాహుల్ గాంధీ గారి సందేశాన్ని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన కరపత్రాన్ని అందిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనేప్రతి ఇంటికి రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ , ఒకేసారి రైతు రుణమాఫీ రూ. 2 లక్షలు, రైతుబంధు ఎకరాకు రూ. 15 వేలకు పెంపు, 2 లక్షల ఉద్యోగాలు భర్తీ, భూమి లేని ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి రూ. 12వేలు, వైద్యం కోసం కుటుంబానికి సంవత్సరానికి ఉచితముగా 5 లక్షలు, ఆసరా పింఛన్లు ప్రతి అర్హులైనవారందరికీ పింఛన్లు ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే 5000రూపాయలు , ప్రతి వికలాంగులకు 4000 రూపాయలు, ఉపాధి హామీ పథకంలో పని దినాలు కుటుంబానికి 300 రోజులు మరియు రోజు వేతనం 250 తగ్గకుండా ఇవ్వడం,వంటి పేదలకు అవసరమైన పథకాలను ప్రవేశపెడతామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణులి సర్పంచ్ లిపు బండ్ల చిట్టిబాబులి మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షుడులిచివేరు బుచ్చిరామయ్యా మాజీ సర్పంచ్ కర్నాటి రామారావులి సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్లి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్ర ఉద్దండయ్యా, పగిడిపల్లి డేవిడ్, ఆదిమూలం శ్రీనివాసరావు రాజేంద్ర మైలవరపు చక్రి, జమిల్ పాషాలి గ్రామ కాంగ్రెస్ నాయకులు లివైకుంఠపు వెంకట్, బంక రాజు, అద్దంకి వెంకటరత్నం, మంద స్వామి, అంగడాల గోపాలరావు, ఇమ్మడి సంగమేశ్వర రావు, అద్దంకి కిషోర్లి లిబంకా పృధ్వి, కనపర్తి రాజేష్, భూక్యా కిషోర్లి మొదలవారు పాల్గొన్నారు.

## ఘనంగా మాతా రమాబాయి అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



మేడిపల్లి, మే28 (ప్రజాపాలన ప్రతినిధి) :చిల్కానగర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు అల్లిబిల్లి మహేందర్ ఆధ్వర్యంలో మాల సంక్షేమ సంఘంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అల్లిబిల్లి మహేందర్ మాట్లాడుతూ తాను కొవ్వొత్తుల కరిగిపోతూ మనందరి జీవితాల్లో వెలుగులు నింపిన మాతృమూర్తి రమాబాయి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ స్వార్థపూరితమైన సమాజం కోసం తన పిల్లలను చంపుకొని మనమే తన పిల్లలను అనుకొని తన జీవితాన్ని ధారపోసిన మహనీయులని అన్నారు. మన అమ్మ కేవలం నవమాసాలు మోసి పురిటినొప్పులు పడి నీకు జన్మనిస్తే, ఆ దంపతులిద్దరూ మన జీవితాల్లో స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం పునర్జన్మను ప్రసాదించారని తెలిపారు. ఈ భూమ్మీద నేను ఎవరికైనా రుణపడి ఉన్నాను అంటే అది కేవలం నా భార్య రమాబాయ్ అని అంబేద్కర్ కంటనీరు పెట్టుకున్నారని పేర్కొన్నారు. భారతదేశ తలరాతను మార్చిన ప్రపంచ మేధావి నవ బుద్ధుడు బోధి సత్వ బాబాసాహెబ్ అంబేద్కర్ అంత త్యాగమూర్తి మాత రమాబాయి అంబేద్కర్ అని, ఆ తల్లికి దేశమంతా రుణపడి ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బెజ్జం రవికుమార్, ఉపాధ్యక్షులు మాస దామోదర్, కోశాధికారి కొంద్ర కనకరాజు, సంఘం సలహాదారులు.. కొంద్రరాములు, పొడిశెట్టి కృష్ణ, కొంగరి రామచందర్, వజ్జల ఆంజనేయులు, అనుముల వీర, మాస శేఖర్, మరియు జాయింట్ సెక్రెటరీ మంచిల శ్రీనివాస్, మరియు సంఘ సభ్యులు రావుల శ్రీనివాస్, స్వామి, మన్నెపు శ్రీనివాసరావు, అల్లూరి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లో మంచినీటి సమస్య రాకుండా చర్యలు: కార్పొరేటర్ చేతన హరీష్



మేడిపల్లి, మే28 (ప్రజాపాలన ప్రతినిధి ): హబ్సిగూడ డివిజన్లో మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పేర్కొన్నారు. ఈ మేరకు డివిజన్లోని రవీంద్ర నగర్ కాలనీలో సుమారు రూ 10 లక్షల రూపాయలతో మంచినీటి పైపులైను పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డితో కలిసి కార్పొరేటర్ చేతన హరీష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం రజనీకాంత్, ఏఈ అసిప్ ఆలీ ,బిజెపి సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, డివిజన్ ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రవీణ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాలకు హాజరైన జడ్పిటిసి చైర్మన్ లింగాల కమలరాజు..



ఎర్రుపాలెం మే 28 ఆదివారం (ప్రజా పాలన ప్రతినిధి ): మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు గారి శతజయంతోత్సవాలను పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు సారథ్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి , మహానటుని చిత్రపటానికి పూలమాలలు వేసి శత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మొగిలి అప్పారావు నూతన గృహప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా నూతనంగా నిర్మించిన శుభమస్తు కళ్యాణ మండపము నందు పెగళ్లపాడు గ్రామానికి చెందిన షేక్ పీరా సాహెబ్ కుమారుని వివాహ వేడుక జరగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసి,అనేక కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో మదిర మార్కెట్ వ్యవసాయ శాఖ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, మండల ఎంపీపీ దేవరకొండ శిరీష ,మహిళా అధ్యక్షురాలు పులి శిరీష, ఎంపిటిసి సగ్గుర్తి కిషోర్ బాబు ,ఎంపీటీసీ షేక్ మస్తాన్ వలి , శ్రీపాల్ శెట్టి తిరుపతిరావు, ఆకుల నాగేశ్వరరావు, దేవరకొండ చిరంజీవి , గుర్రాల పుల్లారెడ్డి,దేవరకొండ రవి,ఇనపనూరి భాస్కరరావు, మధిర వాసు, వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళా కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



ఇబ్రహింపట్నం మే తేది 28 ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలో ఇబ్రహీంపట్నం చెరువు కట్ట మీద ఎన్టీఆర్ విగ్రహానికి 100 వ జయంతి సందర్భంగా పూలమా లేచి ఇట్టి కార్యక్రమం ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు జక్కా రామ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతకింది చక్రపాణి రాష్ట్ర మహిళా ఆర్గనైజర్ సెక్రెటరీ మంకు ఇంద్ర భువనగిరి పార్లమెంటు యూత్ అధ్యక్షులు జక్క కరుణాకర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ బోలో సీతయ్య కాసోజు వీరాచారి పేరాల శేఖర్ రావు పాల్గొని తగనంతనం కార్యక్రమానికి బయలుదేరడం జరిగింది ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే యువపురుషుడు శత జయంతి ఉత్సవాలకు బయలుదేరిన తెలుగు తమ్ముళ్లు రానున్న కాలంలో తెలంగాణలో ఆంధ్రప్రదేశ్లో తెలంగాణలో నిరంకుశ పాలన జరుగుతున్న కేసీఆర్ చరమగీతం పాడవలసిన అవసరం వచ్చింది సమయము ఆసన్నమైంది తెలంగాణలో పిచ్చోడు పాలన ఒకరు ఆంధ్రప్రదేశ్లో సైకో పాలన శరణ గీతం పాడి తుగముట్టి ఇచ్చే సమయం ఆసన్నమైంది మిత్రమా,

## రాష్ట్రపతి లేకుండా నూతన పార్లమెంట్ భవన్ ప్రారంభోత్సవంపై బిజెపి పాలనపై మండిపడ్డ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి

ఇబ్రహింపట్నం మే తేది 28 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం



నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి చారిత్రాత్మక ఘట్టంలో రాష్ట్రపతి లేకపోవడం చాలా బాధాకరం, దేశం యావత్ గర్వించాల్సిన ఈవేళ ఆదివాసి గిరిజన మహిళకు అవమానం, ఈరోజు హైదరాబాద్ గాంధీ భవన్లో ఎస్టీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో గాంధీభవన్లో నిర్వహించిన సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రపతి గారికి ఆరంభంలోనే అగౌరపరిచారు,ఆదివాసి గిరిజన మహిళ ద్రౌపది ముర్మగారిని నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించడానికి కనీసం ఆహ్వానం పలకలేని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి గారిని పిలవకుండా నూతన పార్లమెంట్ ప్రారంభించడం దేశానికి మాయని మచ్చ అని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎస్టీ సేల్ నాయకులు బెల్లయ్య నాయక్, లియా నాయక్, రాములు నాయక్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు అన్నప్రాసన వేడుకలు హాజరై చిన్నారిని దీవించిన మాజీ మున్సిపల్ చైర్మన్ నాగరాణి సుధాకర్

మే 28 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు



మాజీ మున్సిపల్ చైర్మన్ మొండితోక నాగరాణి సుధాకర్ అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని దీవించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ 12 వ వార్డు కౌన్సిలర్ మొండితోక నాగరాణి సుధాకర్ మరియు జిల్లా టిఆర్ఎస్ నాయకులు మొండితోక సుధాకర్ స్థానిక 11వ వార్డ్ నివాసి గద్దల కుమార్ బాబు ప్రియాంక దంపతుల కుమారుడు అన్నప్రసన్న వేడుక హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో చటారి ప్రసాద్ మరియు ఎస్సీ యూత్ పాల్గొన్నారు .


## జింకలరంగమ్మ దిశ దినకర్మ హాజరైనమున్సిపల్ వైస్ చైర్మన్ విద్యాలత వెంకటరెడ్డి






మధిర రూరల్ మే 28 ప్రజాపాలన ప్రతినిధి మండలంలోని రాయపట్నం గ్రామంలోని ఆదివారం నాడు జింకల రామ్మూర్తి, మధిర మున్సిపల్ వార్డు ఆఫీసర్ తల్లి జింకల రంగమ్మ దశదినకర్మకు శ్రీమతి విద్యాలతా వెంకటరెడ్డి హాజరు అయి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి రంగమ్మ గారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారి వెంట జింకల కోటేశ్వరరావు, జింకల రామ్మూర్తి మురళి, సురేష్, మెట్టు జగదీష్ తదితరులు ఉన్నారు.

# చిరకాలం, కలకాలం మన మనస్సులో మిగిలిపోతారు: మెగాస్టార్ చిరంజీవి



స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా సినీ పరిశ్రమ కి చెందిన ప్రముఖులు, అభిమానులు ఆయనను స్మరించుకుంటున్నారు. ఈ మేరకు మెగాస్టార్ చిరంజీవి ఆయన శత జయంతి సందర్భంగా సోషల్ మీడియా వేదిక గా పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నూటికో కోటికో ఒక్కరు, వందేళు కాదు, చిరకాలం, కలకాలం మన మనస్సులో మిగిలిపోతారు. చరిత్ర వారి గురించి భావితరాల కి గర్వంగా చెబుతుంది. అలాంటి కారణ జన్ముడు ఎన్టీఆర్. తెలుగు జాతి ఘనకీర్తి కి వన్నె తెచ్చిన శ్రీ నందమూరి తారక రామారావు గారితో నా అనుబంధం నాకెప్పుడూ చిరస్మరణీయం. రామారావు గారి శతజయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ అని అన్నారు. మెగాస్టార్ చిరంజీవి చేసిన ట్వీట్ సోషల్ మీడియా లో వైరల్ గా మారుతోంది.

# "ఇండియన్ 2" పై కమల్ సాలిడ్ స్టేట్మెంట్.!





లోకనాయకుడు కమల్ హాసన్ హీరోగా ప్రస్తుతం తన సెన్సేషనల్ దర్శకుడు శంకర్ తో భారీ పాన్ ఇండియా సినిమా "ఇండియన్ 2" చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ భారీ చిత్రం ఇండియన్ కి సీక్వెల్ గా వస్తుండగా శంకర్ అయితే ఈ సినిమాని నెక్స్ట్ లెవెల్లో ఇప్పుడు తెరకెక్కిస్తున్నారు. మరి ఈ సినిమా విషయంలో అవుట్ పుట్ చూసి కమల్ ఆల్రెడీ సూపర్ కాన్ఫిడెన్స్ గా ఉండగా లేటెస్ట్ గా అయితే దుబాయ్ లో తాను ఇచ్చిన ఓ ఇంటర్వ్యూ లో ఇండియన్ 2 పై సాలిడ్ స్టేట్మెంట్ ని అందించడం ఆసక్తిగా మారింది. మరి మళ్ళీ సేనాపతి రోల్ ని ఇన్నేళ్ల తర్వాత అంతసేపు మళ్ళీ మేకప్ వేసుకొని చేస్తుండడం ఎలా ఉందని అడగ్గా ఈసారి మరింత స్ట్రాంగ్ గా ఉంటుంది. అందుకే శంకర్ సినిమా టైటిల్ లో కూడా ఓల్డర్ అండ్ వైజర్ అనే ట్యాగ్ పెట్టారు. ఇది ఒక్క సేనాపతికి మాత్రమే కాదు మా మొత్తం సినిమా టెక్నీషియన్స్ కి కూడా వర్తిస్తుంది అని సీక్వెల్ కి ఎప్పటికన్నా మరింత స్ట్రాంగ్ గా ఉన్నామని అయితే ఫైనల్ గా తన మాటలతో నమ్మకం వ్యక్తం చేశారు. మరి ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఎలా ఉంటుందో చూడాలి.

# తెలుగోడి ఆత్మ గౌరవంతో విశ్వక్ సేన్ ఫస్ట్ లుక్





యంగ్ హీరో విశ్వక్ సేన్ జెట్ స్పీడ్ తో తో సినిమాలు చేసుకుంటూ దూసుకుపోతున్నాడు. తనకి సెట్ అయ్యే కథలని ఎంపిక చేసుకుంటూ వరుసగా సినిమాలు చేస్తూ వస్తున్నాడు. ఇక విశ్వక్ సేన్ నుంచి వచ్చే కథలు అన్ని కూడా కంటెంట్ బేస్డ్ తో ప్రేక్షకులకి భాగా కనెక్ట్ అవుతున్నాయి. తాజాగా దాస్ కా దమ్కీ మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చి బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాడు. హీరోగానే కాకుండా నిర్మాతగా దర్శకుడిగా ఈ మూవీ అతనికి మంచి గుర్తింపుని ఇచ్చింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ కుర్ర హీరో సితార ఎంటర్టైన్మెంట్స్ లో కృష్ణ చైతన్య దర్శకత్వంలో ఒక సినిమాకి కమిట్ అయిన సంగతి తెలిసిందే. ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ లుక్ ని తాజాగా ఎన్టీఆర్ జయంతి సందర్భంగా లాంచ్ చేశారు. ఇక ఫస్ట్ లుక్ పోస్టర్ లో కూడా జోహార్ ఎన్టీఆర్ తెలుగోడి ఆత్మగౌరవం అని రాసి దానికి బ్యాగ్రౌండ్ లో ఎన్టీఆర్ డ్రాయింగ్ కూడా ప్రెజెంట్ చేశారు. ఇందులో కంప్లీట్ మాస్ అవతార్ లో కనిపించడం విశేషం. దాంతో పాటు మెడలో దుర్గాదేవి లాకెట్ కూడా ఉంది. దీనిని బట్టి విశ్వక్ సేన్ రఫ్ క్యారెక్టర్ లోనే ఈ మూవీలో కనిపించబోతున్నాడని తెలుస్తోంది. గతంలో నితిన్ తో కృష్ణ చైతన్య పవర్ పేట అనే మూవీ చేయాలని అనుకున్నారు. విజయవాడ బ్యాక్ డ్రాప్ కంప్లీట్ మాస్ యాక్షన్ మూవీగా ఈ చిత్రం రెండు భాగాలుగా తీయాలని భావించారు. అది ఎందుకనో సెట్స్ పైకి వెళ్ళలేదు. ఇప్పుడు అదే స్టోరీని విశ్వక్ తో చేస్తున్నాడా అనే డౌట్ పోస్టర్ చూస్తూ ఉంటే వస్తోంది. ఏది ఏమైనా విశ్వక్ సేన్ ఇప్పటి వరకు మాస్ రోల్స్ చేసిన ఈ తరహా గెటప్ లుక్ లో ఏ చిత్రంలోను కనిపించలేదు. అలాగే అతని గత సినిమాలలో మేకోవర్ పరంగా స్టైలిష్ గానే ఉండేవాడు. అయితే మొదటిసారి కంప్లీట్ మాస్ అవతార్ లో దర్శనం ఇస్తున్నాడు. దీంతో ఈ సినిమాపై ఎక్స్ పెక్టేషన్స్ పెరుగుతున్నాయి. త్రివిక్రమ్ పర్యవేక్షణలోనే ఈ చిత్రం రెడీ అవుతూ ఉండటంతో కచ్చితంగా కొత్తదనం ఉంటుందని భావిస్తున్నారు.

# మూవీ మొఘల్ గా కీర్తినందుకున్న రాజమౌళి



ఫిలింమేకర్ డా.డి.రామానాయుడు ను మూవీ మొఘల్ అంటూ పరిశ్రమ కీర్తించింది. అతడి అజేయమైన సినీ ప్రయాణం ఎందరికో స్ఫూర్తి. నటుడిగా నిర్మాతగా దర్శకుడిగా రామానాయుడు విజయాలు సాధించారు. ఆయన తర్వాత మూవీ మొఘల్ బిరుదు ను అంకితమిస్తే అందుకు సిసలైన అర్హుడు ఎవరు? అన్న చర్చ భారతదేశంలో సాగుతోంది. ఎలాంటి సందేహం లేకుండా తెలుగు సినిమా కీర్తిపతాక ను వినువీధిలో విహరింపజేసిన రాజమౌళికే ఆ బిరుదు ను అంకితమివ్వాలని అభిమానులు చెబుతున్నారు. ఎందుకంటే ఆర్ఆర్ఆర్ (2022)తో బాహుబలి చిత్రాల స్మారక విజయాన్ని రాజమౌళి అనుసరించాడు. బాహుబలి-బాహుబలి 2- ఆర్.ఆర్.ఆర్ చిత్రాలతో అంతర్జాతీయ స్టార్ డమ్ ని రాజమౌళి అందుకున్నారు. 'నాటు నాటు...' గీతం సోషల్ మీడియాలో డ్యాన్స్ క్రేజ్ ను ప్రారంభించింది. హాలీవుడ్ మన రాజమౌళి ఫిల్మ్ మేకింగ్ సెన్స్ పై విస్మయం చెందింది. ఇటీవల రాజమౌళి పేరు పాన్-ఇండియా సినిమాకి పర్యాయపదంగా ఉంది. రాజమౌళి ఏదైనా ఒక సినిమా చేస్తున్నారు అంటే... దానికదే ఒక బ్రాండ్ గా మారిపోతోంది. రాజమౌళి నుంచి ప్రతి మూడు నుండి నాలుగు సంవత్సరాల కు ఒకసారి సినిమా వస్తుంది.. కానీ ఆయన సినిమా తీస్తున్నారు అంటే... నటీనటులు అతిధి పాత్రల కోసం రాజమౌళి వద్ద క్యూలో నిలబడతారు. అలియా భట్ -అజయ్ దేవగన్ అందుకు ఉదాహరణలు. ఇటీవల అమెరికన్ టాలెంట్ ఏజెన్సీ క్రియేటివ్ ఆర్టిస్ట్స్ ఏజెన్సీతో రాజమౌళి ఒక ఒప్పందం చేసుకున్నారు. దీంతో క్రాస్ ఓవర్ ఫిల్మ్ మేకర్ గా మారడానికి సిద్ధంగా ఉన్నాడు. జపాన్ వంటి దేశాల్లో నెట్ ఫ్లిక్స్ లో ఆర్ఆర్ఆర్ విజయం సాధించింది. ఇక్కడ హిందీ డబ్బింగ్ వెర్షన్ 2022లో అత్యధికంగా వీక్షించబడిన అంతర్జాతీయ టైటిల్ లలో ఒకటిగా నిలిచింది. ఇది రాజమౌళి ని గ్లోబల్ బ్రాండ్ గా మార్చింది. కామిక్ రిలీఫ్ 'అమర్ చిత్ర కథ' కామిక్స్ కాకుండా రాజమౌళికి విల్బర్ స్మిత్ నవలలు అంటే చాలా ఇష్టం. "నేను అతని పెద్దరికాన్ని ప్రేమిస్తాను. అతడి కథల్లో భావోద్వేగాలు భారీ స్థాయిలో ఉంటాయి" అని రాజమౌళి చెప్పారు. పరిశ్రమలో ఇద్దరు అగ్ర హీరోల ను కలపగలిగే సత్తా రాజమౌళికి మాత్రమే ఉంది. ఇద్దరు తెలుగు సూపర్ స్టార్ లను స్క్రీన్ స్పేస్ ను పంచుకోవడానికి ఒప్పించిన అసాధారణ దర్శకుడు రాజమౌళి. ఈగోల కు తావు లేకుండా ఇరువురిని వారి పాత్రల పరిధి మేర కు చూపించడంలో రాజమౌళి పనితనం ఆర్.ఆర్.ఆర్ తో బయటపడింది. మునుముందు ఇండియన్ సినిమా 'మూవీ మొఘల్'గా రాజమౌళి ఒక్కడే అర్హతను కలిగి ఉన్నాడు అనడంలో సందేహం లేదు.

# తెలుగులో ఆదిపురుష్ రికార్డు బిజినెస్



కెరీర్ ఆరంభం నుంచి తెలుగు సినిమాలకే పరిమితం అయినా.. ఈ మధ్య కాలంలో మాత్రం పాన్ ఇండియా స్టార్గా ఇండియా వ్యాప్తంగా తన రేంజ్ను చూపించుకుంటూ దూసుకెళ్తోన్నాడు యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్. అంతేకాదు ఇప్పుడు నేరుగా బాలీవుడ్లోనే 'ఆదిపురుష్' అనే సినిమాలో నటించాడు. ఓం రౌత్ తెరకెక్కించిన ఈ చిత్రంపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. రామాయణం నేపథ్యంతో రూపొందిన 'ఆదిపురుష్' మూవీని జూన్ 16వ తేదీన విడుదల చేస్తున్నారు. దీంతో ప్రమోషన్ కార్యక్రమాలను ఇప్పటికే మొదలు పెట్టేశారు. ఇలా టీజర్ ట్రైలర్తో పాటు పాటలను కూడా ఒక్కొక్కటిగా వదులుతున్నారు. వీటికి అన్ని వర్గాల వాళ్ల నుంచి భారీ స్పందన వస్తోంది. ఫలితంగా ఈ చిత్రంపై ఉన్న హైప్ అంతకంతకూ పెరుగుతూ వెళ్తోంది. 'ఆదిపురుష్' మూవీపై ఉన్న హైప్ కారణంగా ఈ చిత్రం థియేట్రికల్ నాన్ థియేట్రికల్ హక్కులకు ఓ రేంజ్లో పోటీ ఏర్పడింది. ముఖ్యంగా ఈ సినిమా థియేట్రికల్ బిజినెస్ను కూడా ఒక్కో ఏరియా భాషను బట్టి డీల్స్ క్లోజ్ చేసుకుంటూ వస్తున్నారు. ఇందులో భాగంగానే ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన తెలుగు రాష్ట్రాల బిజినెస్ భారీ ధరకు అమ్మినట్లు ఓ న్యూస్ లీకైంది. ఎంతో మంది స్టార్లు కలిసి నటించిన 'ఆదిపురుష్' మూవీకి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఏరియాల హక్కులను ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సొంతం చేసుకుందట. ఇందుకోసం సదరు సంస్థ ఏకంగా రూ. 170 కోట్లు మొత్తాన్ని నిర్మాతలకు ఇచ్చినట్లు తెలిసింది ఇది ప్రభాస్ కెరీర్లోనే కాదు.. టాలీవుడ్లో రెండో అత్యధిక బిజినెస్గా రికార్డు క్రియేట్ చేసింది. తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక థియేట్రికల్ బిజినెస్ జరుపుకున్న చిత్రాల్లో ఆర్ఆర్ఆర్ మూవీ రూ. 191 కోట్లుతో మొదటి స్థానంలో ఉంది. ఇప్పుడు 'ఆదిపురుష్' దీని తర్వాతి స్థానానికి చేరుకుంది. ఇక ఈ మూవీకి బిజినెస్కు తగ్గట్లుగానే ఆంధ్రా తెలంగాణలో అత్యధిక థియేటర్లు కూడా దొరికే అవకాశం ఉంది. దీనికితోడు మంచి టాక్ వస్తే ఈ చిత్రం తక్కువ సమయంలోనే టార్గెట్ను చేరుతుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# తెలుగు స్టేట్స్ లో రెండో రోజు అదరగొట్టిన "2018".!

మళయాళ టాలెంటెడ్ హీరో టొవినో థామస్ హీరోగా ఆకాశం నీ హద్దురా ఫేమ్ నటి అపర్ణ బాలమురళి సహా తదితర కీలక తారాగణం నటించిన లేటెస్ట్ చిత్రం "2018". మరి మళయాళ సినిమా దగ్గర సెన్సేషనల్ హిట్ అయ్యి రికార్డు వసూళు నమోదు చేస్తున్న ఈ చిత్రం లేటెస్ట్ గా తెలుగులో కూడా డబ్ అయ్యి రిలీజ్ కి వచ్చింది. మరి ఈ చిత్రం అయితే తెలుగులో మొదటి రోజే ఒక ఒక కోటికి పైగా గ్రాస్ తో అదరగొట్టగా రెండో రోజు అయితే ఊహించని విధంగా దాదాపు 70 పర్సెంట్ జంప్ ని బాక్సాఫీస్ దగ్గర తీసుకొని డే 2 కి 1.72 కోట్ల గ్రాస్ ని అందుకున్న ఈ చిత్రం మొత్తం రెండు రోజుల్లో అయితే 2.73 కోట్ల గ్రాస్ మార్క్ కి ఈ చిత్రం చేరుకుంది. దీనితో అయితే తెలుగు మూవీ లవర్స్ మరోసారి డబ్బింగ్ చిత్రాన్ని ఎంతగానో ఓన్ చేసుకున్నారని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి జూడే ఆంథోని జోసెఫ్ దర్శకత్వం వహించగా తెలుగులో గీతా ఆర్ట్స్ 2 బ్యానర్ పై బన్నీ వారు రిలీజ్ చేశారు.









Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989